జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి ఆదివారం 9 ఫిబ్రవరి 2025 సంపుటి : 17 సంచిక : 282 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



- 22 స్థానాలతో ఆమ్ ఆద్మీ పార్టీ రెండో స్థానంలో నిలిచింది
- కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా ఒక్కసీటు కూడా గెలుచు కోకుండా హ్యాట్రిక్ 'జీరో'లతో చతికిలపడింది.
- బీజేపీ ఘనవిజయంతో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికార పగ్గాలు
- టాప్-3లో ఉన్న అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్ ఓటమి

# బీజేపీ క్లీన్ స్వీప్

## 48 స్థానాలతో విజయకేతనం

*70 అసెంబ్లీ స్థానాల్లో అధికారానికి అవసరమైన మెజారిటీ మార్క్ 36 స్థానాలను సునాయాసంగా దాటేసి 48 స్థానాలను గెలుచుకుంది. 22 స్థానాలతో ఆమ్ ఆద్మీ పార్టీ రెండో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా ఒక్కసీటు కూడా గెలుచు కోకుండా హ్యాట్రిక్ 'జీరో'లతో చతికిలపడింది. బీజేపీ ఘనవిజయంతో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికార పగ్గాలు చేపట్టబోతోంది. సామాన్యుడినంటూ రాజకీయాల్లోకి వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ 2015, 2026లో భారీ అధిక్యతతో అధికారం కొనసాగించగా, ఈసారి ముందస్తు ఎన్నికల ప్రచారం, అభ్యర్థుల జాబితాల విడుదల, మరిన్ని ఉచిత హామీ పథకాలు ప్రకటించినప్పటికీ బీజేపీ వ్యూహాత్మక ప్రచారంతో కోలుకోలేని దెబ్బకొట్టింది.*

2

### సీఎం రేసులో పర్వేష్ వర్మ

- గెలుపుపై తిరుగులేని ధీమాతో ఉన్న అరవింద్ కేజ్రీవాల్‌ను 4,089 ఓట్ల తేడాతో వర్మ ఓడించారు
- బీజేపీకి అతిపెద్ద సవాలుగా ఉన్న కేజ్రీవాల్‌ను ఓడించడం ద్వారా పర్వేష్ వర్మ "జెయింట్ కిల్లర్"గా నిలిచారు
- జాట్ ఫ్యాక్టర్ కూడా ఆయనకు కలిసొచ్చే మరో అంశంగా చెప్పవచ్చు.

2

### ప్రజల తీర్పును వినమ్రంగా స్వీకరిస్తున్నా

- విజయం సాధించిన బీజేపీకి హృదయపూర్వక అభినందనలు
- ప్రజల ఆశలను బీజేపీ నెరవేరుస్తుందని అనుకుంటున్నా..
- బీజేపీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని ఆశిస్తున్నా..
- ఓటమిపై అరవింద్ కేజ్రీవాల్

2





### ఢిల్లీ ప్రజలు అభివృద్ధి వైపు నిలిచారు

- ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారు: ప్రధాని మోదీ
- విజయోత్సవ సభకు హాజరైన ప్రధాని మోదీ
- అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారని విమర్శలు

2



### వందేభారత్ స్లీపర్ రైలు ట్రయల్ రన్ విజయవంతం

- రైలులో మతిపోయే ఫీచర్లు!
- ముంబై-అహ్మదాబాద్ మధ్య ట్రయల్ రన్ పూర్తిచేసుకున్న వందేభారత్ స్లీపర్ రైలు
- ప్రయాణంలో ప్రపంచస్థాయి అనుభూతులు అందించేలా డిజైన్
- భద్రతకు పెద్దపీట.. రైలులో 'కవచ్' వ్యవస్థ ఏర్పాటు
- మొత్తం 1,128 మంది ప్రయాణించే వెసులుబాటు
- ఆటోమెటిక్ డోర్లు, కుషన్డ్ బెర్త్‌లు, ఆన్‌బోర్డ్ వై-ఫై వంటి ఫీచర్లు

## ఢిల్లీలో బీజేపీ విజయం

# చరిత్రాత్మకం

- ప్రతిపక్షహోదా కావాలంటే 10శాతం సీట్లు దక్కాల్సిందే
- ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో అదే జరిగింది: సీఎం చంద్రబాబు..
- సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుందని, మౌలికవసతులు వస్తాయి
- ప్రధాని మోదీపై నమ్మకంతోనే దేశ రాజధానిలో బీజేపీ గెలిచింది
- తెలుగు రాష్ట్రాల్లో 3 వేల డాలర్ల తలసరి ఆదాయం ఉంది



**అమరావతి**

ఢిల్లీ ఎన్నికల్లో 27 ఏళ్ల తర్వాత బీజేపీ విజయం చరిత్రాత్మకమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పీపుల్స్ ఫస్ట్ అనే నినాదం అక్కడి ఎన్నికల్లో వర్కౌట్ అయ్యిందని, ఆ నినాదమే బీజేపీని గెలిపించిందని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రధాని మోదీపై నమ్మకంతోనే దేశ రాజధానిలో బీజేపీ గెలిచిందని చంద్రబాబు తెలిపారు. ఢిల్లీలో వాయు కాలుష్యం పెద్ద సమస్యగా మారిందని, ఢిల్లీ నుంచి చాలామంది ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుందని, మౌలికవసతులు వస్తాయని అన్నారు. సుపరిపాలన ఇస్తే మంచి రాజకీయాలకు నాంది పలుకుతుందని చెప్పారు. 1991 తర్వాత దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, వాటిని తెలుగుబిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తీసుకొచ్చారని పేర్కొన్నారు. 1995-2024 మధ్య మన తలసరి ఆదాయం 9 రెట్లు పెరిగినట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. కొందరు నాయకుల సంక్షేమం ముసుగులో రాజకీయ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు ఏపీ సీఎం చంద్రబాబు ఏపీ, ఢిల్లీకి ఈ అంశంలో పలు పోలికలు - మిగతా3లో



### ఈ విజయంతో మోదీపై ప్రజలకు ఉన్న విశ్వాసం మరోసారి రుజువైంది

- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా మోదీ పాలన కొనసాగిస్తున్నారని ప్రశంస
- మోదీ నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవడంలో ఢిల్లీ పాత్ర అత్యంత కీలకమన్న జనసేనాని
- డబుల్ ఇంజన్ సర్కార్ తో ఢిల్లీలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్ర స్థాయికి చేరతాయని వ్యాఖ్య

**అమరావతి**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం వైపు పరుగులు పెడుతోంది. రెండుసార్లు అధికారం చేజిక్కించుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ సహా ఆ పార్టీ నేతలు ఘోరంగా ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ పార్టీ సైతం చతికలపడిపోయింది. దీంతో బీజేపీ విజయం దాదాపు ఖరారయ్యింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గడ్డపై కాషాయం పార్టీ విజయ - మిగతా3లో



### మహారాష్ట్రలో పవన్, ఢిల్లీలో చంద్రబాబు

- ఉత్తరాదిలో కూటమి నేతల హవా!
- మహారాష్ట్ర ఎన్నికల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారం
- అక్కడ మహాయుతి కూటమి విజయం
- తాజాగా ఢిల్లీలో సీఎం చంద్రబాబు కాషాయం పార్టీ తరపున క్యాంపెయిన్
- ఇప్పుడు దేశ రాజధానిలో ప్రభుత్వ ఏర్పాటు దిశగా దూసుకెళుతున్న బీజేపీ
- దీంతో కూటమి నేతల హవా ఉత్తరాదిలో కూడా పని చేసిందంటున్న రాజకీయ విశ్లేషకులు

## కార్యదర్శుల సమావేశానికి

# పటిష్టమైన ఏర్పాట్లు

### సచివాలయంలో ఏర్పాట్లను పరిశీలించిన ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా



**అమరావతి**

రాష్ట్ర సచివాలయంలో మంగళవారం జరుగునున్న కార్యదర్శుల సమావేశానికి పటిష్టమైన ఏర్పాట్లను చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (పొలిటికల్) ముఖేష్ కుమార్ మీనా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశ నిర్వహణకు రాష్ట్ర సచివాలయంలో చేస్తున్న ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు అన్ని శాఖలకు చెందిన మంత్రులు ఈ సమావేశానికి హాజరవుతున్న నేపథ్యంలో ఏర్పాట్లలో ఎటు వంటి లోపాలకు తావులేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆయన సూచించారు. ముఖ్యంగా ప్రొటోకాల్ ప్రకారం అందరికీ సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, ఆయా శాఖల మంత్రులకు అందుబాటులో సంబంధిత కార్యదర్శులు ఉండే విధంగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని శాఖలకు చెందిన కార్యదర్శులు వారి శాఖలకు చెందిన ప్రగతి నివేదికలతో పాటు భవిష్యత్ ప్రణాళికలను పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా ఈ సమావేశంలో వివరించే అవకాశం ఉన్నందున సమావేశ మందిరంలోని అన్ని టీవిలు, మైక్ లు చక్కగా పనిచేసేలా చూడాలన్నారు. సమావేశ మందిరంలో ఎటు వంటి విద్యుత్ అంతరాయం లేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు - మిగతా3లో

# బీజేపీ క్లీన్ స్వీప్

**న్యూఢిల్లీ:** హెూరాహెూరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించింది. 70 అసెంబ్లీ స్థానాల్లో అధికారానికి అవసరమైన మెజారిటీ మార్క్ 36 స్థానాలను సునాయాసంగా దాటేసి 48 స్థానాలను గెలుచుకుంది. 22 స్థానాలతో ఆమ్ ఆద్మీ పార్టీ రెండో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా ఒక్కసీటు కూడా గెలుచు కోకుండా హ్యాట్రిక్ 'జీరో'లతో చతికిలపడింది. బీజేపీ ఘనవిజయంతో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికార పగ్గాలు చేపట్టబోతోంది. సామాన్యుడినంటూ రాజకీయాల్లోకి వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ 2015, 2026లో భారీ అధిక్యతతో అధికారం కొనసాగించగా, ఈసారి ముందస్తు ఎన్నికల ప్రచారం, అభ్యర్థుల జాబితాల విడుదల, మరిన్ని ఉచిత హామీ పథకాలు ప్రకటించినప్పటికీ బీజేపీ వ్యూహాత్మక ప్రచారంతో కోలుకోలేని దెబ్బకొట్టింది. 2025లో టార్గెట్ ఫిక్స్ చేసుకుని మరీ మోదీ, అమిత్‌షా టీమ్ అనుకున్న లక్ష్యం సాధించింది. ఢిల్లీ ఎన్నికలకు ముందే బడ్జెట్‌ను (ఫిబ్రవరి 1)న బడ్జెట్ ప్రవేశపెట్టడం, మధ్యతరగతి వర్గానికి ఊరట కలిగించడం సహా అందుబాటులో ఉన్న అవకాశాలన్నింటినీ బీజేపీ ఉపయోగించుకుంది. దేశంలోనే కేజ్రీవాల్ అంత అవినీతిపరుడు, అబద్ధాలకోరును చూడలేదంటూ లిక్కర్ స్కామ్, శీష్ మహల్ వివాదాన్ని సమర్థవంతంగా ప్రచారం చేసింది. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటికీ ఢిల్లీలో అమల్లో ఉన్న పథకాలను కొనసాగిస్తామని భరోసా ఇచ్చింది. యమునా జలాల్లో బీజేపీ విషం కలిగిందంటూ కేజ్రీవాల్ చివరి నిమిషంలో చేసిన ఆరోపణలను సైతం అంతే ధీటుగా తిప్పికొట్టింది. అవినీతికి చరమగీతం పాడతామని, అభివృద్ధికి పట్టం కడతామని ప్రజలను భరోసా ఇవ్వగలిగింది. బీజేపీ 'వికసిత్ ఢిల్లీ సంకల్ప్ పత్ర' మేనిఫెస్టో మంత్రం ఢిల్లీ ఓటర్లపై పనిచేయగా, అవినీతి మరకలు, కుంభకోణాలు ఆప్ పార్టీ పాలిట శాపంగా మారాయి. ఎగ్జిట్ పోల్స్‌లో చెప్పినట్టుగానే భారతీయ జనతా పార్టీకి ఢిల్లీ ప్రజలు పట్టంకట్టారు.



**టాప్-3 ఔట్**

అసెంబ్లీ ఎన్నికల్లో వెలివడిన ఫలితాలు ఆప్‌ను ఘోరంగా దెబ్బతీశాయి. టాప్-3లో ఉన్న అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్ ఓటమి చవిచూశారు. కేజ్రీవాల్ న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో 3 వేల పైచిలుకు ఓట్లతో బీజేపీ అభ్యర్థి పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ చేతిలో ఓడిపోయారు. మనీష్ సిసోడియా జంగ్‌పురలో బీజేపీ అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో 600 ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయారు. షాకుర్ బస్తీలో బీజేపీ అభ్యర్థి కర్నాల్ సింగ్ చేతిలో 19,000 కు పైగా ఓట్ల తేడాతో సత్యేందర్ జైన్ ఓడిపోయారు. ఢిల్లీ సీఎం అతిషి మాత్రం తన సమీప బీజేపీ అభ్యర్థి రమష్ బిధూరిపై 3,521 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు.

**అభివృద్ధి గెలిచింది.. ప్రధాని మోదీ**

బీజేపీ గెలుపుపై ప్రధాన మంత్రి నరేంద్రం మోదీ ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల శక్తి అత్యున్నతమని, అభివృద్ధి, సుపరిపాలన గెలిచాయని అభివర్ణించారు. చారిత్రక విజయం అందించిన సోదరసోదరీమణులందరికీ అభినందనలు తెలిపారు. పార్టీని ఆశీర్వదించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు చెప్పారు. ఢిల్లీ అభివృద్ధి, జీవన ప్రమాణాల పెరుగుదలకు కట్టుబడి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. రేయింబవళ్లు గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలను చూసి గర్విస్తున్నానని ట్వీట్ చేశారు.

**ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం: కేజ్రీవాల్**

ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని ఎన్నికల్లో ఓటమి తర్వాత అరవింద్ కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. గెలిచిన బీజేపీకి అభినందనలు తెలిపారు. పదేళ్ల పాటు ఢిల్లీ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పాటుపడ్డామని, ఇక ప్రతిపక్షంగా నిర్మాణాత్మక పాత్ర పోషిస్తామని చెప్పారు. ఎన్నికల్లో పోరాడిన ఆప్ నేతలు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## ఢిల్లీ ప్రజలు అభివృద్ధి వైపు నిలిచారు

గతంలో ఎన్నడూ లేనంతగా హెూరాహెూరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ మళ్లీ పాగా వేసింది. ఈ నేపథ్యంలో, ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారని అన్నారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చని పేర్కొన్నారు. పనితీరు ఆధారంగానే అనేక రాష్ట్రాల్లో మళ్లీ బీజేపీకే అధికారం ఇస్తున్నారని తెలిపారు. హర్యానాలో సుపరిపాలనకు నాంది పలికామని, మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలుగా అండగా ఉన్నామని మోదీ చెప్పారు. బీహార్ లో నితీశ్ కుమార్ కూడా ఎన్డీయేపై విశ్వాసం ఉంచారని, ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారని వివరించారు. బీజేపీ పథకాలు పేదలు, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఉంటాయని స్పష్టం చేశారు. మోదీ గ్యారెంటీ అంటే తప్పకుండా పూర్తయ్యే గ్యారెంటీ అని ఉద్ఘాటించారు. "ఢిల్లీని వాతావరణ కాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమే అధికారంలో ఉంది. ఎన్డీయే పాలిత రాష్ట్రాలతో పోల్చితే ఢిల్లీలో పాలన ఎంత అధ్వానంగా ఉందో అందరూ చూశారు. అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అవినీతి కేసులో జైలుకు వెళ్లారు. అవినీతికి వ్యతిరేకంగా అన్నా హజారే ఎన్నో సంవత్సరాల పాటు పోరాడారు. ఇవాళ ఆ అవినీతి పార్టీ ఓటమిపై అన్నా హజారే కూడా సంతోషిస్తున్నారు. అభివృద్ధి వైపే ఉంటామని ఢిల్లీ ప్రజలు ఓటుతో ఘనమైన తీర్పు ఇచ్చారు. యమునా నది మనందరికీ పూజ్యనీయమైన నది. కానీ, ఆ నది పరిశుభ్రతను నిర్లక్ష్యం చేశారు. కాలుష్య కోరల్లో చిక్కుకున్న యమునా నదిని మేం ప్రక్షాళన చేస్తాం. యమునా నది పవిత్రతను కాపాడతాం. ఇది మోదీ గ్యారెంటీ" అంటూ ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ కాంగ్రెస్ పార్టీపైనా స్పందించారు. ఢిల్లీలో వరుసగా 6 ఎన్నికల్లో కాంగ్రెస్ ఖాతా తెరవలేదని ఎద్దేవా చేశారు. సున్నా సీట్లతో రెండు పర్యాయాలు హ్యాట్రిక్ కొట్టిన కాంగ్రెస్ కు గోల్డ్ మెడల్ ఇవ్వొచ్చని వ్యంగ్యం ప్రదర్శించారు. కాంగ్రెస్ నేతలను అర్బన్ నక్సల్స్ తో పోల్చారు. కాంగ్రెస్ నేతలు అర్బన్ నక్సల్స్ భాష మాట్లాడుతున్నారని విమర్శించారు.

## ప్రజల తీర్పును వినమ్రంగా స్వీకరిస్తున్నా

ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగించింది. దాదాపు 27 ఏళ్ల తర్వాత హస్తిన పీఠంపై కాషాయ పార్టీ జెండా ఎగురవేసింది.. 70 అసెంబ్లీ స్థానాల్లో 48 సీట్లలో ఆధిక్యంతో ఉంది.. ఆమ్ ఆద్మీ పార్టీ 22 సీట్లలో ఆధిక్యంలో కొనసాగుతోంది.. ఇక కాంగ్రెస్ పార్టీ అసలు ఖాతానే తెరువలేదు.. ఎలాంటి ప్రభావం కూడా కనిపించలేదు.. కేవలం బీజేపీ - ఆప్ పార్టీల మధ్యనే పోటీ కనిపించింది.. దాదాపు 12 ఏళ్ల తర్వాత కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ.. ఢిల్లీలో అధికారం కోల్పోయింది.. అయితే.. ఆ పార్టీ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ సైతం న్యూఢిల్లీ స్థానంలో ఓటమి పాలయ్యారు.. న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ పై బీజేపీ నేత పర్వేష్ వర్మ విజయం సాధించారు. అయితే.. ఢిల్లీ ఎన్నికల్లో ఓటమిపై అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ప్రజల తీర్పును వినమ్రంగా స్వీకరిస్తున్నామని ఆప్ అధినేత కేజ్రీవాల్ పేర్కొన్నారు. విజయం సాధించిన బీజేపీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల ఆశలను బీజేపీ నెరవేరుస్తుందని అనుకుంటున్నా.. బీజేపీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని ఆశిస్తున్నా.. అంటూ కేజ్రీవాల్ పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో నిర్మాణాత్మక ప్రతిపక్ష



పాత్ర పోషిస్తాం.. ప్రజా సమస్యలపై మా పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తాను అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదని.. ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఆప్ పాలనలో10 ఏళ్లలో ఢిల్లీలో చాలా అభివృద్ధి పనులు చేశామని.. విద్య, వైద్యం, తాగునీటి విషయంలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు కృషి చేశామని.. ఢిల్లీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేశామన్నారు. ఆప్ కార్యకర్తలు ఎన్నికల్లో బాగా పనిచేశారు వారికి అభినందనలు అంటూ కేజ్రీవాల్ పేర్కొన్నారు.

## సీఎం రేసులో పర్వేష్ వర్మ

**న్యూఢిల్లీ:** ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను నిజం చేస్తూ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించడం ద్వారా లోక్‌సభ మాజీ సభ్యుడు., బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ 'జెయింట్ కిల్లర్'గా నిలిచారు. తద్వారా బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థి రేసులో మొదటి స్థానంలో నిలిచారు. గెలుపుపై తిరుగులేని ధీమాతో ఉన్న అరవింద్ కేజ్రీవాల్‌ను 4,089 ఓట్ల తేడాతో వర్మ ఓడించారు. ఇదే స్థానంలో పోటీ చేసిన మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్ కేవలం 4,568 ఓట్లకే పరిమితమయ్యారు. కేజ్రీవాల్‌ను ఓడించడం ద్వారా పర్వేష్ వర్మ సీఎం రేసులో మొదటి స్థానంలో నిలిచారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికల వ్యూహంలో భాగంగా ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనేది బీజేపీ ముందుగా ప్రకటించలేదు. బీజేపీకి సీఎం అభ్యర్థి లేదని, ఓటమిని ముందే అంగీకరించిందని 'ఆప్' విమర్శలు గుప్పించినా బీజేపీ తమ వ్యూహం ప్రకారమే ముందుకు వెళ్లింది. సీఎం అభ్యర్థిని ప్రకటించకుండా ఎన్నికలకు వెళ్లినప్పటికీ బీజేపీ ఘనవిజయం సాధించడంతో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ వ్యూహం ఫలించిందని స్పష్టమవుతోంది.

**వర్మకు కలిసొచ్చే అంశాలివే...**

బీజేపీ కొత్త సీఎంగా పర్వేష్ వర్మకు బీజేపీ పగ్గాలు అప్పగించే విషయంపై బీజేపీ అధికారికంగా ప్రకటించనప్పటికీ ఆయనకు కలిసొచ్చే అంశాలు చాలానే ఉన్నాయి. బీజేపీకి అతిపెద్ద సవాలుగా ఉన్న కేజ్రీవాల్‌ను ఓడించడం ద్వారా పర్వేష్ వర్మ "జెయింట్ కిల్లర్"గా నిలిచారు. జాట్ ఫేక్టర్ కూడా ఆయనకు కలిసొచ్చే మరో అంశంగా చెప్పవచ్చు. న్యూఢిల్లీ నియోజవర్గం జాట్ ఆధిపత్యం ఉన్న సీటు కానప్పటికీ జాట్ వర్గాన్ని బీజేపీ నిర్లక్ష్యం చేస్తోందని తరచు ఆప్ విమర్శలు గుప్పిస్తూ వచ్చేది.

# మహారాష్ట్రలో పవన్, ఢిల్లీలో చంద్రబాబు

ఉత్తరాదిలో ఏపీ కూటమి నేతల హవా కొనసాగుతోంది. మొన్న మహారాష్ట్రలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారం చేయగా, అక్కడ బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. నిన్న ఢిల్లీలో సీఎం చంద్రబాబు కాషాయం పార్టీ తరఫున ప్రచారం చేయగా... ఇప్పుడు బీజేపీ భారీ ఆధిక్యంతో ప్రభుత్వం ఏర్పాటు దిశగా దూసుకెళుతోంది. దీంతో మన నేతల హవా ఉత్తరాదిలో కూడా పని చేసిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమికి మద్దతుగా గతంలో జనసేనాని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా లాతూర్, షోలాపూర్, పుణే, డెగ్లూర్, బల్లార్ పూర్ లలో ప్రచారం చేశారు. ఆయన క్యాంపెయిన్ నిర్వహించిన నియోజకవర్గాల్లో మహాయుతి కూటమి విజయఢంకా మోగించింది. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరఫున సీఎం చంద్రబాబు ప్రచారం చేశారు. ప్రధానంగా తెలుగు వాళ్లు ప్రభావితం చేసే నియోజకవర్గాలలో ఆయన పర్యటించారు. చంద్రబాబు క్యాంపెయిన్ చేసిన సహద్ర, షాదారా, సంగం విహార్, విశ్వాస్ నగర్ వంటి ప్రాంతాల్లో కాషాయ పార్టీ లీడింగ్‌లో కొనసాగుతోంది. కాగా, ఏపీలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో బంపర్ మెజారిటీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.





## అవినీతిపై సిట్...
## పర్వేష్ వర్మ సంచలన ప్రకటన



న్యూఢిల్లీ: ఆప్ అద్మీ పార్టీ ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై దర్యాప్తునకు 'సిట్' ఏర్పాటు చేస్తామని బీజేపీ సీనియర్ నేత పర్వేష్ వర్మ తెలిపారు. న్యూఢిల్లీ ఈస్ట్ నియోజకవర్గం నుంచి అరవింద్ కేజ్రీవాల్‌పై 4,000 ఓట్ల ఆధిక్యంతో ఆయన విజయం సాధించడంతో పాటు పార్టీ 48 సీట్లు కైవసం చేసుకోవడంపై మీడియాతో మాట్లాడుతూ, కొత్త ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో 'సిట్' ఏర్పాటు ఒకటని చెప్పారు.

**సీఎం ఎవరంటే..**

పార్టీ ఎమ్మెల్యలతో సంప్రదించి ముఖ్యమంత్రి ఎవరనే దానిపై అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని ఒక ప్రశ్నకు సమాధానంగా పర్వేష్ వర్మ తెలిపారు. పార్టీ నిర్ణయం అందరికీ శిరోధార్యమని చెప్పారు. పార్టీ నాయకత్వం, ప్రధాని మోదీపై ప్రజలకు ఉన్న నమ్మకం వల్లే ఢిల్లీలో బీజేపీ ఘనవిజయం సాధించిందని అన్నారు. ఢిల్లీ ఓటర్లు, లక్షలాది మంది పార్టీ కార్యకర్తలు, మోదీ కృషి వల్లే గెలుపు సాకారమైందని తెలిపారు. పార్టీ చీఫ్ జేపీ నడ్డా, హెూం మంత్రి అమిత్‌షా విస్తృత ప్రచారం సాగించి కార్యకర్తల్లో నైతిక స్థైర్యాన్ని నింపారని ప్రశంసించారు. ఈ విజయం ప్రతి ఒక్కరి విజయమని అభివర్ణించారు.

**ప్రాధాన్యతా క్రమాలు..**

మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, ప్రభుత్వ అవినీతిపై సిట్ ఏర్పాటు, యువనా రివర్ ఫ్రెంట్, కాలుష్యం తగ్గించడం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ వంటివి ప్రభుత్వ ప్రాధాన్యతాక్రమాలుగా ఉంటాయని, అందరూ గర్వించదగిన రాజధానిగా ఢిల్లీని తీర్చిదిద్దుతామని చెప్పారు. 70 అసెంబ్లీ స్థానాలకు గాను బీజేపీ 48 సీట్లు గెలుచుకోగా, ఆప్ 22 సీట్లకు పరిమితమైంది. కాంగ్రెస్ ఖాతా తెరవలేదు.

## ఫిరాయించి పగ తీర్చుకున్నారు..
**ఆ 8 నియోజక వర్గాలు బీజేపీకి ఎలా దక్కాయంటే..**



దేశ రాజధాని ఢిల్లీలో దాదాపు 26 ఏళ్ల తర్వాత బీజేపీ అధికార పీఠం దక్కించుకుంది. పదేళ్లుగా అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతిపక్షానికి పరిమితమైంది. ఈ ఎన్నికల్లో బీజేపీ నాయకత్వంతో పాటు కార్యకర్తలు కూడా చెమటోడ్చి పని చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీలోని విభేదాలు కూడా రచ్చ కెక్కి ఓటమికి కారణమయ్యాయి. గతేడాది ఆప్ ఎంపీ స్వాతి మలివాల్ చేసిన ఆరోపణలు తీవ్ర సంచలనం రేకెత్తించాయి. అలాగే ఆప్ నుంచి బీజేపీలోకి ఫిరాయించిన 8 మంది ఎమ్మెల్యేలు కూడా బీజేపీ విజయం కూడా పని చేశారు. దీంతో ఆ మొత్తం 8 నియోజక వర్గాల్లోనూ బీజేపీ అభ్యర్థులే గెలుపొందారు. ఢిల్లీలో పాలం, త్రిలోక్‌పురి, మదిపుర్, కస్తూర్బా నగర్, ఉత్తమ్ నగర్, బిజ్వాసన్, మెహ్రౌలీ, ఆదర్శ్ నగర్ అసెంబ్లీ స్థానాలను 2020 ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ గెలుచుకుంది. అయితే తాజా ఎన్నికల్లో ఆప్ పార్టీ అధినాయకత్వం ఈ 8 నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చింది. మొత్తం 8 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను పక్కన పెట్టింది. దీంతో ఆ ఎనిమిది మంది ఆప్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరిపోయారు. బీజేపీ వారిలో ఒక్కరికీ సీటు ఇవ్వలేదు. కానీ, వారి సేవలను వినియోగించుకుంది. దీంతో తాజా ఎన్నికల్లో ఆ 8 నియోజకవర్గాల్లోనూ బీజేపీ జయకేతనం ఎగురవేసింది. అలా 2020లో ఆప్ పార్టీకి కంచుకోటగా నిలిచిన ఆ 8 నియోజకవర్గాలు తాజా ఎన్నికల్లో బీజేపీ చెంతకు చేరాయి. తాజా ఎన్నికల్లో న్యూ ఢిల్లీ సీటు నుంచి పోటీ చేసిన కేజ్రీవాల్ కూడా ఓడిపోయారు. అలాగే డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాతో పాటు పలువురు కీలక నేతలు కూడా ఓటమి పాలయ్యారు. పదేళ్లు అధికారంలో కొనసాగిన ఆప్ పార్టీలో అంతర్గత విభేదాలు కూడా బీజేపీ ఘనవిజయానికి తోడ్పాటునందించాయి.

## వందేభారత్ స్లీపర్ రైలు ట్రయల్ రన్ విజయవంతం




విజయవంతంగా ట్రయల్ రన్స్ పూర్తిచేసుకున్న వందేభారత్ స్లీపర్ రైలు ప్రయాణికులకు సేవలు అందించేందుకు ముస్తాబవుతోంది. ప్రయాణికులను అత్యంత వేగంగా గమ్యస్థానాలకు చేర్చే ఈ రైలులో ప్రయాణం సురక్షితంగా, సౌకర్యవంతంగా ఉండేలా డిజైన్ చేశారు. భారతీయ రైల్వేలో మైలురాయిగా మిగిలిపోనున్న ఈ రైలు ప్రయాణికులకు ప్రపంచస్థాయి అనుభూతిని అందించనుంది. రీసెర్చ్ డిజైన్స్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ (ఆర్‌డీఎస్‌వో) ఆధ్వర్యంలో వందేభారత్ స్లీపర్ రైలు విజయవంతంగా ట్రయల్స్ పూర్తిచేసుకుంది. ముంబై-అహ్మదాబాద్ మధ్య 540 కిలోమీటర్ల మేర ఈ ట్రయల్స్ నిర్వహించారు. భారత తొలి వందేభారత్ స్లీపర్ రైలు నిర్మాణాన్ని చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ గతేడాది డిసెంబర్ 17న పూర్తిచేసింది. సెమీ స్పీడ్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో చైర్ కార్లు అందుబాటులో ఉండగా, స్లీపర్ రైళ్లను సుదూర ప్రాంతాలు ప్రయాణించేలా డిజైన్ చేశారు. ప్రయాణికులు హాయిగా నిద్రించేందుకు అత్యున్నత సాంకేతికతతో బెర్త్‌లను డిజైన్ చేశారు. భద్రతా ఫీచర్లు ఏర్పాటు చేశారు. ప్రయాణికులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు. అలాగే, స్మూత్ ట్రావెల్ అనుభూతి లభిస్తుంది. వందేభారత్ స్లీపర్ రైలు ట్రయల్ రన్ విజయవంతం కావడంతో ఈ ఏడాది ఏప్రిల్-డిసెంబర్ మధ్య మరో 9 రైళు అందుబాటులోకి రానున్నాయి. వందేభారత్ రైళ్ల ఉత్పత్తి 2026-27 నుంచి పూర్తిస్థాయిలో ప్రారంభం కానుంది. రైలులోని 16 కోచ్‌లను ఏసీ ఫస్ట్ క్లాస్, ఏసీ 2 టయర్, ఏసీ 3 టయర్లుగా విభజించారు. ఈ రైలు పూర్తి సామర్థ్యం 1,128 మంది. రైలులో క్రాష్ బఫర్లు, డీఫార్మేషన్ ట్యూబ్‌లు, ఫైర్ బారియర్ వాల్ ఉన్నాయి. అలాగే, ఆటోమెటిక్ డోర్లు, కుషన్డ్ బెర్త్‌లు, ఆన్‌బోర్డ్ వై-ఫై అందుబాటులో వుంటాయి. ఈ రైలుకు కవచ్ (రైలు ప్రమాదాల నుంచి నివారించే వ్యవస్థ) కూడా ఉంది. కాబట్టి ప్రయాణికుల భద్రత విషయంలో ఆందోళన అవసరం లేదు. ఫైర్ డిటెన్షన్ వ్యవస్థ కూడా ఏర్పాటు చేశారు. అంతేకాదు, ప్రమాదాలు జరిగినప్పుడు ప్రమాద తీవ్రత తగ్గించేందుకు 'యాంటీ క్లైంబింగ్' ఫీచర్‌ను జోడించారు.

## సంపాదకీయం

# ట్రంప్ దూకుడు పర్యవసానాలు

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ నెల 4వ తేదీన చేసిన ఒక ప్రకటన ప్రపంచం అంతటా పెద్ద సంచలనం రేపుతున్నది. అదేమిటో ముందుగా చూసి తర్వాత వివరాలలోకి వెళదాము. ఆయన ఆ రోజున మీడియా సమావేశంలో మాట్లాడుతూ అన్నది ఈ విధంగా ఉంది. గాజా నుంచి పాలస్తీనా ప్రజలను పూర్తిగా ఇతర దేశాలకు తరలిస్తారు. వారిని వీలైతే ఒకే ప్రాంతంలో, వీలుకానట్లయితే వేర్వేరు ప్రాంతాలకు. ఆ తరలింపు శాశ్వత ప్రాతిపదికపై జరుగుతుంది. అందుకోసం అవసరమైతే అమెరికన్ సేనలను నియోగిస్తారు. పాలస్తీనా, ఇజ్రాయెల్ యుద్ధ కారణంగా ఇతర దేశాలకు శరణార్థులుగా వెళ్లి, కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత ఇప్పుడిప్పుడే తిరిగి వస్తున్న గాజా ప్రజలను ఇక రానివ్వరు. ఆ ప్రాంతాన్ని అమెరికా శాశ్వత లేదా దీర్ఘకాలిక ప్రాతిపదికపై స్వాధీనం చేసుకుంటుంది. అక్కడ ప్రస్తుతం గల శిథిలాలను, మందు పాతరలను, ఆయుధాలను తొలగిస్తుంది. తర్వాత గాజాను ఒక మంచి బీచ్ రిసార్టుగా తయారు చేస్తుంది. అక్కడ మంచి వినోద విహారాలతోపాటు చాలా ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి. పాలస్తీనియన్లు కోరుకున్న పక్షంలో ఇతరులతోపాటు వారు కూడా కొందరుండి పనులు చేసుకోవచ్చు. ఆ విధంగా అందరికీ అది ఒక టూరిజం మక్కా వంటిదవుతుంది. ఉద్యోగాల మక్కాగా మారుతుంది. ఇదంతా ఎవరికైనా నమ్మశక్యంగా తోచకపోతే మరొకసారి చదవండి. ప్రతి మాట ట్రంప్ అన్నదే. అంతా రికార్డు అయిందే. దీనికిదే ఒక విశేషం కాగా, ట్రంప్ ఈ ప్రకటనలను ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ తన సరసన కూర్చుని ఉండగా మరీ చేసారు. ఆయన ట్రంప్ చెప్తున్నది వింటూ చిరునవ్వులు చిందించినట్లు మీడియా రిపోర్టు చేసింది. ట్రంప్ తర్వాత నెతన్యాహూ మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షుని పథకం "చరిత్ర గతినే మార్చివేయగల" దన్నారు. ఆ దిశలో ప్రయత్నాలు జరగాలన్నారు. ట్రంప్ జనవరి 20న బాధ్యత స్వీకరించిన తర్వాత అమెరికాకు వెళ్లి తనను కలిసిన మొదటి విదేశ నాయకుడు నెతన్యాహూ. మీడియా సమావేశానికి ముందేవారి మధ్య గాజా భవిష్యత్తుపై చర్చలు జరిగి ఇటువంటి ఏకాభిప్రాయానికి వచ్చి ఉంటారనుకుంటే పొరపాటు ఉండకపోవచ్చు. ఇందుకు సంబంధించి రంగాన్ని సిద్ధం చేసేందుకు కావచ్చు నెతన్యాహూ తన తిరిగి రాకను వాయిదా వేసుకున్నారు. గాజా పట్ల, పాలస్తీనా విషయమై ట్రంప్ వైఖరి క్రమంగా మారుతూ రావటం గురించి కొంత చెప్పుకోవాలి. రిపబ్లికన్లు, డెమోక్రాట్లలో ఎవరు పాలించినా అమెరికా విధానం పాలస్తీనా, ఇజ్రాయెల్ అనే రెండు స్వతంత్ర దేశాల ఏర్పాటుకు అనుకూలంగా ఉంటూ వచ్చింది. ఈ విషయమై మాట్లాడటం తప్ప అమెరికా ఎప్పుడూ చిత్తశుద్ధి చూపకపోవటం నిజమే అయినప్పటికీ కనీసం ఒక విధానంగా ఆ మాట చెప్తూ వస్తున్నది. గాజా, ఇజ్రాయెల్ మధ్య ఇటీవలి కాల్పుల విరమణ ఒప్పందం అమెరికా జోక్యంతోనే జరిగి, గాజా పౌరులు అక్కడకు తిరిగి వెళ్లటం మొదలైంది. బందీల విడుదల సాగుతున్నది. ఒప్పందం జరిగినపుడు రిపబ్లికన్లు అధికారంలో లేకపోయినా, బైడెన్ తీసుకున్న చొరవను ట్రంప్ కూడా బలపరచారు. ఒప్పందంలో మొదటి దశ అమలు సజావుగా జరిగిపోయి, ఇక రెండవ దశ గురించి చర్చలు జరగనుండగా అందుకోసం పాలస్తీనియన్లతోపాటు ప్రపంచమంతా ఎదురుచూస్తున్నది. సరిగా ఆ స్థితిలో ట్రంప్ ఈ విపరీతమైన ప్రకటన చేసారు. అయితే కొని విషయాలు చెప్పుకోవాలి. ఒక విపత్తు సంభవించటానికి ముందు ఒకోసారి కొన్ని ముందస్తు సూచనలు కనిపిస్తాయంటారు. అవి ఒకోసారి నిజంకావచ్చు లేదా కాకపోవచ్చు. అదే పద్ధతిలో గాజా విషయమై ట్రంప్ నుంచి అనుమానించదగిన సూచనలు కొన్ని కనిపిస్తూ వచ్చాయి. యుద్ధం వల్ల గాజా అంతటా శిథిలాలు, ఆయుధాలు నిండిపోయాయని, వాటిని తొలగించి, అవసరమైన నిర్మాణాలు చేపట్టి, తిరిగి నివాసయోగ్యం చేసేందుకు అక్కడి ప్రజలు "తాత్కాలికంగా" ఈజిప్టు, జోర్డాన్ వంటి దేశాలకు తరలివెళ్లటం అవసరం కావచ్చునని మొదట అన్నారు. పునర్నిర్మాణానికి ఎన్ని నిధులు, ఎంత కాలం కావచ్చునో అంచనాలు సంపాదించారు. అందుకోసం తాము సహాయం చేయగలమని, అరబ్ దేశాలు కూడా చేయాలని అన్నారు. ఆ మాట నెతన్యాహూ తోనూ అన్నారో లేదో తెలియదు గాని, ఆయన విడిగా మాట్లాడుతూ తమకు అందులో ఆసక్తి లేదన్నారు. ఆ తర్వాత నుంచి ట్రంప్ వైఖరి క్రమంగా మారటం మొదలైంది. గాజా ప్రజలు స్వల్ప కాలానికి గాక దీర్ఘ కాలానికి వెళ్లటం అని, ఇపుడు 4వ తేదీన శాశ్వతంగా అని వాదించారు. గాజా శరణార్థులు ఇప్పటికే లక్షలాది మంది ఈజిప్టు, జోర్డాన్‌లలో ఉండగా, వారు మరింత మందిని తీసుకోవాలన్నారు. అందుకు వారు నిరాకరించగా, తీసుకు తీరవలసిందేనని, తీసుకోగలరన్న నమ్మకం తమకుందని, అందుకు ఒప్పించగలనని ఇపుడు మాట్లాడుతున్నారు. గాజా పునర్నిర్మాణానికి అరబ్ రాజ్యాలు నిధులివ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇతర దేశాలలో గాజా ప్రజలు స్థిరపడేందుకు కూడా ఈ దేశాలు నిధులివ్వాలంటున్నారు. మరొక వైపు, ఇజ్రాయెల్ హత్యాకాండకు నిరసనగా అమెరికాలో ప్రదర్శనలు చేసిన విద్యార్థులను, ఇతరులను స్వదేశాలకు పంపివేయటం మొదలు పెట్టారు. ఈ చర్య వాక్ స్వాతంత్ర్య చట్టాలకు విరుద్ధమనే విమర్శలను లెక్కచేయటం లేదు. గాజాపై ప్రయోగానికి రెండు వేల పౌండ్ల భారీ ఉక్కు గోళాల సరఫరాను బైడెన్ చివరి దశలో నిలిపివేయగా, ఆ చర్యను ట్రంప్ చేసారు. మరొక బిలియన్ డాలర్ల ఆయుధాల అమ్మకానికి ఉత్తర్వు చేసారు. గాజాలో చెక్ పోస్టుల నిర్వహణకు అమెరికన్ ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీని నియమించారు. ఇవన్నీ ఇంతగా పేర్కొనటం ఎందుకంటే, పూర్తిగా ఇజ్రాయెల్ అనుకూలుడు, పాలస్తీనా వ్యతిరేకి అనే పేరు గతం నుంచీ ఉండి, ప్రస్తుత యుద్ధకాలమంతా అదే వైఖరి చూసిన ఆయన, ఆ సమస్యను పరిష్కరించ గలనంటూ అధ్యక్ష ఎన్నికల ప్రచార సమయంలో కొంత నటించారు. రెండు దేశాల సూత్రమంటూ కూడా మాట్లాడారు. అటువంటిది, బాధ్యతలు స్వీకరించిన సరిగా రెండు వారాలకు అంతా తలకిందులు చేసారు. ఆయన చెప్పినవన్నీ స్వయంగా అమెరికా విధానాలతో పాటు, ఐక్యరాజ్య సమితి తీర్మానాలకు, జెనీవా కన్వెన్షన్ (ఏ పౌరులను కూడా బలవంతంగా మరొక చోటికి తరలించరాదన్నది) తో సహా అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమైనవి. ట్రంప్ ప్రకటన తర్వాత అమెరికన్ పత్రికలలో వెలువడుతున్న కథనాలను బట్టి చూడగా, స్వయంగా రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన ఆయన, మరికొందరు వ్యాపారులతో కలిసి ఈ పథకం వేసినట్టు అర్థమవుతున్నది. పాలస్తీనాలో రెండవ భాగమైన వెస్ట్ బ్యాంక్ పరిస్థితిని కూడా ఇక్కడ చూడాలి. రెండు భాగాలనూ ఆక్రమించుకుని ఇజ్రాయెల్‌లో విలీనం చేయాలన్నది నెతన్యాహూతో పాటు ఇజ్రాయెల్‌లోని తీవ్ర జాతీయవాద జియోనిస్టు పార్టీల ఆలోచన. ఆ ప్రకారం ప్రస్తుత యుద్ధాన్ని అనువుగా చేసుకుంటూ గాజాలో వీలైనంత మందిని హతమార్చి తక్కిన వారిని అక్కడి నుంచి తరిమివేయగలమంటూ ఈ వర్గాలు గతం నుంచే చెప్తున్నాయి. ఇక వెస్ట్ బ్యాంక్ అంటూ ప్రత్యేకంగా ఏమీ లేదని, అది ఇజ్రాయెల్‌లో అంతర్భాగమని కూడా వాదిస్తున్నారు. ఇందుకు ట్రంప్ మద్దతు తన మొదటిపాలనా కాలం నుంచి ఉంది. అందుకే, ఇజ్రాయెల్ తన రాజధానిని టెల్‌అవీల్ నుంచి వెస్ట్ బ్యాంక్‌లోని జెరూసలేంకు మార్చగా, ఐక్యరాజ్య సమితితో సహా తక్కిన ప్రపంచమంతా తిరస్కరించినా ట్రంప్ ప్రభుత్వం అపుడు గుర్తించింది. ఇపుడు తాజాగా ట్రంప్ తన సమితి రాయబారిగా నియమించిన ఎలీజ్ స్టెఫానిక్, ఇజ్రాయెల్‌కు వెస్ట్‌బ్యాంక్‌పై బైబిల్ కాలం నుంచి హక్కులున్నాయంటూ వాదించింది. ఈ 4వ తేదీ నాటి మీడియా సమావేశంలో వెస్ట్‌బ్యాంక్ గురించి ప్రస్తావించక పోవటానికి అర్థం ఏమై ఉంటుంది? గాజాను అమెరికా, వెస్ట్ బ్యాంక్‌ను ఇజ్రాయెల్ ఆక్రమించటమే వారి ఉమ్మడి వ్యూహమని భావించకుండా ఉండగలమా? పైగా, వెస్ట్ బ్యాంక్‌లో అంతర్జాతీయ చట్టాలకు, సమితి తీర్మానాలకు విరుద్ధంగా ఇప్పటికే 70,000 మందికి పైగా యూదు సెటిలర్లను స్థిరపరచారు. వారి కాలనీలు ఇంకా విస్తరిస్తున్నాయి. అక్కడి సెటిలర్లు ఇజ్రాయెలీ సేనల మద్దతుతో సాగించని అత్యాచారాలు లేవు. పాలస్తీనియన్లకు ఎవరి నుంచి ఏ రక్షణా లేదు. పాలస్తీనియన్లతో నామమాత్రంగా నడిచే పాలస్తీనా అథారిటీ ప్రభుత్వం (అరాఫాత్ స్థాపించిన పిఎల్ఒ పార్టీ ప్రభుత్వపు అవశేషం), అమెరికా, ఇజ్రాయెల్‌ల కీలుబొమ్మగా మారింది. పూర్తి అసమర్థత, అవినీతితో కనీసం గాజా మారణకాండను ఖండించలేని దుస్థితిలో మిగిలి ఉంది. అయినప్పటికీ, గాజాలో హమాస్ అంతమైతే అక్కడ కూడా పాలించాలనే ఉత్సాహం చూపుతున్నది. ఆ మేరకు అమెరికా, యూరప్‌తో పాటు, హమాస్ మిలిటెన్సీ అంటే సరిపడని అరబ్ దేశాల మద్దతు కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నది. ఈ పరిస్థితుల మధ్య ఇపుడు ఉన్నట్లుండి ట్రంప్ తన కొత్త పథకాన్ని ముందుకు తెచ్చారు. అది చతురోపాయాల ద్వారా అమలుకు వచ్చిన పక్షంలో అందుకు పర్యవసానంగా ఇక గాజా, వెస్ట్ బ్యాంక్‌లతో సహా అసలు పాలస్తీనా అనేదీ ఉండదు.

# వైణిక శిఖామణి చిట్టిబాబు



చిట్టి బాబు (అక్టోబరు 13, 1936 – ఫిబ్రవరి 9, 1996) ప్రసిద్ధ సంగీత కళాకారుడు. కర్ణాటక సంగీతంలో పేరెన్నిక గన్న ప్రముఖ వైణికులలో ఒకరు. సరస్వతి ముద్దు బిడ్డ యైన ఆయన వీణా పాణిగా గుర్తింపు పొంది వీణ చిట్టిబాబుగా పేరెన్నిక గాన్నారు. చల్లపల్లి చిట్టిబాబు 1936 అక్టోబరు 13 న కాకినాడలో సంగీతాభిమానుల ఇంటచల్లపల్లి రంగారావు, చల్లపల్లి సుందరమ్మలకు జన్మించారు. ఆయనకు హనుమానులు అని పేరు పెట్టుకుని, ముద్దుగా చిట్టిబాబు అని పిలిచేవారు. తరువాతి కాలంలో ముద్దుపేరే అసలు పేరయింది. 5 యేళ్ళ వయసులోనే వీణను వాయించడం మొదలుపెట్టిన అసమాన ప్రతిభాశాలి. కొన్ని సందర్భాలలో తండ్రి వాయించే తప్పుడు శృతులను సరిచేయటం చూసి, తండ్రి చిట్టిబాబును మరింత సాధన చేసేలా చేసారు. మొదటి ప్రదర్శన 12వ యేటనే ఇచ్చారు. మొదట్లో శ్రీ ఎయ్యుని అప్పలాచార్యులు, పంద్రవడ వద్ద శిష్యరికం చేసారు. తరువాత మహామహోపాధ్యాయ ఈమని శంకరశాస్త్రికి ముఖ్య శిష్యుడయ్యారు. ప్రముఖ వీణాకచేరీ విద్వాంసుడిగా చిట్టిబాబు సంగీత కళాజగతిలో సుస్థిరస్థానాన్ని పొందారు. ఆయన 'కోయిలా గీతావిన్యాసం' తప్పక పేర్కొన దగినది. ఆయన వీణా వాదన విన్యాస కళపై లఘుచిత్రం 'కళాకోయిలా" కూడా మరువలేని సంగీత సృష్టి. కొన్ని చిత్రాలకు చిట్టిబాబు సంగీత దర్శకత్వం కూడా వహించడం విశేషం. ప్రముఖ నిష్ణాత సభ్యుల సంఘం – శ్రీ త్యాగబ్రహ్మ మహోత్సవ సభ, తిరువాయూర్ లో సభ్యత్వం, శ్రీ కంచి కామకోటి పీఠానికి ఆస్థాన విద్వాంసకత్వం, చిట్టిబాబు ప్రతిభకు నిదర్శనాలు. చిట్టిబాబును వారించిన అగణిత పురస్కారాల్లో భాగంగా, తిరుమల తిరుపతి దేవస్థానానికి ఆస్థాన విద్వాంసుడిగా, తమిళనాడు ప్రభుత్వం (1981–87) కలికి తురాయి, ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి కళాప్రపూర్ణ (1984), సంగీత నాటక అకాడమీ పురస్కారం (1990) పొందారు. 1948లో చిట్టిబాబును సినిమాలలో నటింప చేయాలని, కుటుంబం మద్రాసుకు వలస పోయారు. లైలా మజ్నూ చిత్రంలో బాల నటుడిగా వేశం వేసారు కూడా. మరో చిత్రంలో చిన్న పాత్ర వేసారు. అయితే, చిట్టిబాబుకు సంగీతం మీదే మక్కువ ఎక్కువ. ఆ కారణం చేత, అలనాటి మేటి విద్వాంసులు ఈమని శంకర శాస్త్రి వద్ద సంగీత సాధన మొదలుపెట్టి, ఎన్నో మెళకువలు, పద్ధతులు, సూక్ష్మ భేదాలు నేర్చుకున్నారు. సినిమా కళాకారుడిగా, రచయితగా, సంగీత దర్శకుడిగా పని చేశారు. ఆ రోజుల్లోని అందరు యువ కళా కారుల లాగానే చిట్టిబాబు కూడా చాలా కష్టాలు ఎదుర్కోవలసి వచ్చింది. అయినా వీణా వాద్య పరిపూర్ణునిగా అవకాశాలను అందపుచ్చు కున్నారు. 1948 నుండి 1962 వరకూ దక్షిణ భారత సినిమాలలో రికార్డింగ్ ఆర్టిస్ట్ గా పనిచేసారు. సాలూరి రాజేశ్వర రావు, పెండ్యాల నాగేశ్వర రావు, విశ్వనాథన్ – రామమూర్తిల జోడీతో పని చేసే అవకాశం కలిగింది. ఆ కాలంలో వచ్చిన అన్ని ప్రముఖ పాటలనూ సూపర్ హిట్ చేయటంలో చిట్టిబాబు వీణ పాత్ర ఎంతో ఉంది. చాలా కాలం సినిమాసంగీతం, శాస్త్రీయ సంగీతం రెంటిలోనూ ప్రతిభ చాటుకున్నారు. తమిళ సినిమా కలై కోవిల్కి సౌండ్?ట్రాక్ అందించారు. ఈ సినిమా నాయకుడి పాత్ర కూడా వైణికునిదే, సినిమా అంతటా నేపథ్య సంగీతం చిట్టిబాబు అందించారు. ఈ సినిమా ఎందరి మన్నంలో పొందింది. తెలుగు సినిమా సంపూర్ణ రామాయణంకు టైటిల్ సౌండ్?ట్రాక్?గా రఘువంశ సుధాంబుధి అన్న కృతిని వీణాలాపన ద్వారా సమకూర్చారు. సింగీతం శ్రీనివాస రావు దర్శకత్వం వహించిన దిక్కట్ర పార్వతికి సంగీత దర్శకునిగా వ్యవహరించారు. 1979లో కన్నడ చిత్రం శ్రీ రాఘవేంద్ర మహిమెకి సంగీతం అందించారు. ఇది తరువాత తెలుగులోకి డబ్ అయింది. మైసూర్ మహారాజా వారిచే 1967లో ప్రదానం వైణిక శిఖామణి, తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే సప్తగిరి సంగీత విద్వన్మణి కృష్ణగాన సభ, మద్రాసు వారిచే సంగీత చూడామణి, ఆంధ్ర విశ్వవిద్యాలయం వారిచే కళాప్రపూర్ణ – 1984లో , కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు, ఆస్థాన విద్వాంసుడు – కంచి కామకోటి పీఠం, కలైమామణి – తమిళనాడు ప్రభుత్వం, వైణిక సార్వభౌమ, వీణాగాన ప్రవీణ, గంధర్వ కళానిధి, వైణిక సమ్రాట్, వైణికరత్న, తంత్రీ విలాస్, కళారత్న మొదలైన బిరుదులు, అవార్డులు, పురస్కారాలు అందుకున్నారు.

# కెమెరా మాంత్రికుడు రాజన్ బాబు



అద్భుతమైన జ్ఞాపకాలు, తియ్యటి అనుభూతులు, మధుర ఘట్టాలు, గొప్ప సన్నివేశాలు, అపురూప సంఘటనలు, మనసు దోచే దృశ్యా లు, ఆలోచింప జేసే రూపాలు... అరుదైన చిత్రాలు...వెరసి ఫొటోగ్రఫీ. వెలకట్టలేని దృశ్యాలను పదికాలాల పాటు పదిలంగా మన కళ్ల ముందు ఉంచేది ఫొటో. వంద మాటలతో చెప్పలేనిది ఒక్క ఫొటోతో చెప్పడం సాధ్యం. అంతటి శక్తి వంతమైనది ఫొటోగ్రఫీ. అలాంటి శక్తిని వశం చేసుకుని ఫోటోతో అద్భుతాలు సృష్టించిన కెమెరా మాంత్రికుడు బండి రాజన్ బాబు. కెమెరాకే ట్రిక్కులు నేర్పిన నేర్పరి రాజన్ బాబు. అంతర్జాతీయ ఖ్యాతి గడించిన రాజన్ బాబు తెలంగాణకు చెందిన వారు కావడం గర్వకారణం. బండి రాజన్ బాబు (ఫిబ్రవరి 9, 1939 – ఆగష్టు 24, 2011) ప్రఖ్యాత ఛాయా చిత్రకారులు. దృశ్య ప్రధానమైన ఛాయా గ్రహణం లో పేరు తెచ్చుకొన్న బండి రాజన్ బాబు 1939, ఫిబ్రవరి 9 న అవిభక్త కరీంనగర్, నేటి జగిత్యాల జిల్లా కోరుట్లలో జన్మించారు. రాజన్ బాబంటే తొలుత గుర్తుకు వచ్చేవి అరకు లోయల్లో తీసిన బొండా గిరిజన మహిళల అగణిత ఛాయా చిత్రాలు. బాల్యంలో రంగులు వేయ డం, చిత్రాలను గీయడం పట్ల ఆసక్తిని కనబరిచిన రాజన్ బాబు, మంచి చిత్రకారుడు కావల్సి ఉండ గా, కుంచె నుండి కెమేరాకు మార డం యాదృచ్ఛికం. బాల్యం నుంచి చిత్రకళ పై మక్కువ ఉన్న రాజన్, 7వ తరగతి చదువు తున్నప్పుడు తన కజిన్ బహుకరించిన సాధారణ కొడాక్ 620 కెమేరాతో తీసిన చిత్రా లు పెక్కుమంది ప్రశంసలు అందు కొని రాజన్ లోని ఛాయాగ్రాహ కుడిని వెలికి తీసింది. హైదరా బాదులోని జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో కమర్షియల్ ఆర్ట్ (వ్యాపార చిత్రకళ) లో డిప్లొమా కోర్స్ లో చేరిన సమయంలో, రాజన్ బాబు ప్రఖ్యాత ఛాయాగ్రహ కుడు దివంగత రాజా త్రయంబక్ రాజా బహదూర్ ను కలవటం జరిగింది. రాజా త్రయంబక్ రాజా, రాజన్ బాబును కుంచె స్థానంలో కెమేరా పట్టుకోమన్న సలహా రాజన్ జీవితాన్ని మలుపు తిప్పింది. 5 సంవత్సరాల డిప్లొమా చేసి, కళాశాలలో డిస్టింక్షన్ లో ఉత్తీర్ణుడ యి, కళాశాల యాజమాన్యం మెప్పు పొంది అదే కళాశాలలో అధ్యాపకుడిగా చేరారు. తరువాత ఇక్రిశాట్ లో సైంటిఫిక్ ఫొటొగ్రాఫర్ గా పనిచేశారు. 1978 లో తన ఫొటో స్టుడియో స్థాపించి, రాజన్ స్కూల్ ఆఫ్ ఫోటోగ్రఫీ ప్రారంభించి ఎందరో విద్యార్థులను నిపుణులైన ఛాయా గ్రహకులుగా తీర్చిదిద్దారు. ఛాయాగ్రహణంలో రాజన్ తొక్కిన కొత్త పుంతలు తనకు దేశీయ, అంతర్జాతీయ గుర్తింపు తెచ్చింది. 1987లో నగ్న చిత్రాలపై ఛాయా చిత్ర కళాకృతులను సమర్పించి రాయల్ ఫోటోగ్రఫీ సొసైటీ ఫెలోషిప్ పొందారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ అకాడెమీ ఆఫ్ ఫోటోగ్రఫీ కార్యదర్శిగా ఉంటూ, భగవాన్ దాస్ తర్వాత లెన్స్ లైట్ అనే ఛాయా గ్రాహక పత్రికకు సంపాదకత్వం వహించారు. డిజిటల్ ఛాయా గ్రహణానికి ముందు ఛాయాచిత్రాలు డార్క్ రూం (చీకటి గది) లోనే స్థిర రూపం దాల్చేవి. నెగటివ్ లు వృద్ధి చేయ టానికి, స్థిరపరచడానికై రాజన్ తానే రూపొందించుకొన్న రసాయ నిక సూత్రం పై ద్రవణాలు కలిపి డెవలపర్ తయారు చేసి, నెగటివ్ లను స్థిరపరిచేవారు. ఈ విధానంలో...చిత్రంలో, నలుపు, తెలుపులను ప్రస్ఫుటంగా చూపే హైడ్రోక్వినాన్ లేకుండా కేవలం మెటల్ తోనే ఫిల్మ్ ను వృద్ధిపరచి, స్థిరపరచి, నలుపు తెలుపులో ఎన్నో కళాఖండాలు సృష్టించారు. ఇది రాజన్ ప్రతిభకు నిదర్శనం. ఫొటొషాప్ లాంటి సాఫ్ట్వేర్లు లేని సమయంలో కూడా రాజన్ అద్భు తాలు చేశారు. తన కళా నైపుణ్యం తో తన ఛాయా చిత్రాలను పలు మార్లు వన్ మాన్ షో లో ప్రదర్శిం చి, పలువురి ప్రశంసలందు కున్నారు. రాజన్ తీసిన నగ్న చిత్రా లలో రసికత ఉంటుంది కాని అసభ్యతకు చోటు ఉండదు. అందుకే అవి రసజ్ఞుల ప్రశంసలు పొందాయి. కొడాక్ 620 తో మొదలుపెట్టిన రాజన్, తన విద్యార్థులకు ఛాయా గ్రహణ పాఠా లలో భాగంగా బోధించ టానికై, చాలా కెమేరాలు సేకరించారు. వాటిలో ఛాయాచిత్ర కారులలో హొదాకు చిహ్నమైన ఝంంవశ్రీఎశ్రీఝస– ఎవఎబఎ–టశీతీఝ్ ఝఎవతీఝ కూడా ఉంది. ఫిల్మ్ కెమేరా ాాయిఝష్ట్రఱ గావత్ఝఇ నుంచి, ఛాయాగ్రహణం డిజిటల్ దిశగా సాగిన పయనంలో రాజన్ ఝఅశీఅ 400ణ వాడే వాతు. ఛాయాగ్రహణ శాఖలలో ఒకటైన ఇండస్ట్రియల్ ఫోటోగ్రఫీలో కూడా రాజన్ తన సత్తా చూపారు. నగ్న చిత్రాలకు, అసభ్య చిత్రాలకు మధ్య ఒక గీత ఉంటుంది అనేవారు రాజన్ బాబు. ఛాయాగ్రహణం ఒక భాషైతే, అందు లోని వ్యాకరణమే జశీఎజూశీంఱఅశీఅ, జశీశ్రీశీతీ, ాజూఝఎవ, ఖీశీతీఎ, ాతీశీజూవతీ జుఇజూశీంబతీవ, ాాఅస్త్రశ్రీవ ఖఅస ాఅస్త్రష్ట్ర అని వివరించే వారు. ఈ మెళకువ గ్రహించిన వాడు మంచి ఛాయా గ్రాహకు డవుతాడని రాజన్ అంటుండే వారు. పిక్టోరియల్ ఫొటొగ్రఫీలో తనదైన ముద్ర వేసిన రాజన్ బాబు 2011, ఆగష్టు 24 న తన 73వ ఏట, అనారోగ్యంతో, హైదరాబాదులో మరణించారు. రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ వేదికలపై ఫోటో ప్రదర్శనలు ఏర్పాటు చేసి, లెక్కకు మించిన అవార్డులు, బహుమతులు సొంతం చేసుకున్న రాజన్ బాబు ఫోటోగ్రఫీ కళా కారునిగా చిరకాలం గుర్తుండి పోతారు.

# దేశభక్తులు నోరుమెదపరేం

భారతదేశానికి మళ్లించిన 104 మంది భారతీయ వలసదారులను అమెరికా సైనిక విమానంలో గొలుసులతో బంధించబడిన పరిస్థితిలో అమృత్‌సర్‌కు చేరుకున్న ఘటన భారతీయుల్లో తీవ్ర ఆగ్రహాన్ని, ఆవేదనకు, ఆందోళనకు దారి తీసింది. వివిధ రాష్ట్రాలకు చెందిన ఈ భారతీయ హిందూ యువకులు అక్కడ విద్యార్థులుగా, చిన్న చిన్న ఉపాధి అవకాశాల కోసం వెళ్లినవారే. వీరిని నేరస్థుల్లా నిర్బంధించి, అమెరికా సైనిక విమానంలో శృంఖలాలతో పంపడం అమెరికా నిర్దయత, ట్రంప్ నిర్భాగ్య పాలనకు నిదర్శనంగా మారింది. అయితే అతి ముఖ్యమైన ప్రశ్న ఏమిటంటే, భారతదేశ పరువు ప్రతిష్ఠ, పరపతి ప్రపంచ వేదికపై తక్కువ చేయబడుతున్నప్పుడు మోడీ ప్రభుత్వం ఎందుకు మౌనం పాటిస్తుంది? అమెరికాలోని భారతీయ వలసదారులపై ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న కఠిన చర్యలు అవమానకరమైనవి. కానీ దీనికి ముందు అమెరికా సంస్థలు ఆ వలసదారుల శ్రమను, నైపుణ్యాన్ని వాడుకున్నాయి. అమెరికాలో చట్టబద్ధంగా కాకుండా నివసిస్తున్న భారతీయుల సంఖ్య 7.25 లక్షలకు పైగా ఉందని ప్యూ రీసెర్చ్ సెంటర్ అంచనా వేసింది. ఈ సంఖ్య మెక్సికన్లు, ఎల్‌సాల్వడోరియన్ల తరువాత మూడోస్థానంలో ఉంది. ట్రంప్ ప్రభుత్వం కఠినమైన వలస విధానాలను అనుసరించి భారతీయులను టార్గెట్ చేయడం మన దేశానికి పెద్ద అవమానం. మన దేశం ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా, మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ప్రఖ్యాతి ఉంది. ఇంతటి దేశానికి చెందిన ప్రజలను శృంఖలాలతో అవమానించి పంపించడం భారత పరపతిని తక్కువ చేయడమే. అంతేకాదు, ప్రధాని మోడీ ట్రంప్‌కు అత్యంత సన్నిహితుడిగా గొప్పలు చెప్పుకుంటారు. పైగా ట్రంప్ విజయం కోసం అమెరికాలో భారతీయ ఓటర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. తన వ్యక్తిగత గొప్ప కోసం ట్రంప్‌ను కౌగలించుకొని మీడియాకు ఫోజులిచ్చారు. పైగా ట్రంప్‌ను ఇండియాకు ఆహ్వానించి భారత్‌లో పేదరికం లేదు అని చాటడానికి మురికివాడలకు పరదాలు అడ్డంగా కట్టించారు. అయినా విదేశీ మీడియా మోడీ అగచాట్లు చూసి ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ మోడీ ఏది ట్రంప్ కంటికి కనిపించకూడదు అనుకున్నారో దానిని తమ కెమెరాలలో బంధించి ప్రపంచానికి చాటింపు వేసింది. మోడీ పిచ్చిగాని భారతదేశ పేదరికం పరదాలు కడితే దాగుతుందా!. ఇప్పుడు భారతీయ వలసదారులపై ట్రంప్ తీసుకున్న దారుణ నిర్ణయంపై మోడీ ఏమీ మాట్లాడకపోవడం ఆశ్చర్యకరం. భారత దేశంలో ఉపాధి అవకాశాలు లేక యువత విదేశాలకు వలస వెళ్తున్నారు.

# ఢిల్లీ గద్దెపై బీజేపీ జెండా..

**హర్షం వ్యక్తం చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు.**

**సంబరాల్లో శ్రీకాకుళం జిల్లా బిజెపి శ్రేణులు..**

**పాతపట్నం ఫిబ్రవరి 08, ప్రజా జ్యోతి న్యూస్..** ఈ రోజు శ్రీకాకుళం 7రోడ్స్ జంక్షన్ లో బీజేపీ సంబరాలు చేసి మీడియా సమావేశం జరిగింది ఈ రోజు వెలువడిన ఢిల్లీ ఎన్నికల ఫలితాలలో తిరుగులేని ఆధిక్యత కనబర్చి 48 సీట్లు సాధించిన భారతీయ జనతా పార్టీ.. దాంతో దేశ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు.. అటువంటి సమయంలో బిజెపి తరుపున తమ ఆనందాన్ని కార్యకర్తలతో పంచుకున్నారు,లి ఈ సందర్బంగా బీజేపీ జిల్లా అధ్యక్షులులి
సిరిపురం తేజేశ్వరరావు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోది సారధ్యం లో దేశ వ్యాప్త ఫలితాలు సానుకూలంగా ఉన్నాయని, డబుల్ ఇంజిన్ సర్కార్ తో ఢిల్లీ అభివృద్ధి కి మార్గం సుగమం అవుతుందనే ఆశాభావం వ్యక్తంచేశారు.భారతీయ జనతా పార్టీ ఖాతాలో దీర్ఘకాలిక నిరీక్షణ తరువాత ఢిల్లీ లో విజయదుందుభి మ్రోగించాము. ఆప్ పార్టీ సింబల్ తోనే ఆప్ నే తుడిచేసాము, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు కాషాయమయం చెయ్యడంలో మరో విజయాన్ని నమోదు చేసుకున్నాం. ఉత్తర, పశ్చిమ, మధ్య భారతదేశం పూర్తిగా కాషాయమయం అయిపోయింది.సుమారు 28 రాష్టాలలో సుమారు 20 రాష్ట్రాలు ఎన్.డి.ఎ భాగస్వామ్య పార్టీలుతో అధికారం లోకి వచ్చాము. ఇది ఈ దేశ చరిత్ర లో మైలురాయి. రాబోయే కాలంలో ఏ ఎన్నిక లో నైనా భారతీయ జనతా పార్టీ



విజయం సాధిస్తుంది అనడం లో సందేహం లేదు. ఈ విజయం పూర్తిగా నరేంద్ర మోదీనాయకత్వ పటిమకు, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు అంకితం. నరేంద్రమోది నాయకత్వం, అమిత్ షా రాజనీతి, జేపీ నడ్డా సమన్వయ పటిమకు నిదర్శనమే ఈ విజయం.

# నరేంద్ర మోదీ నాయకత్వ పటిమకు నిదర్శనం ఢిల్లీ విజయం.

**బిజెపి సీనియర్ నాయకులు జక్కంపూడి కుమార్.**

**పాలకొల్లు ఫిబ్రవరి 8**
ప్రజా జ్యోతి (కొట్టి రామం) ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వ పటిమకు, అభివృద్ధి ప్రాధాన్యతకు నిదర్శనం బిజెపికి ఢిల్లీ ప్రజలు చేకూర్చిన విజయమని బిజెపి సీనియర్ నాయకులు జక్కంపూడి కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ 70 స్థానాలకు 48 సీట్లు సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘన విజయానికి కారణమైన ఢిల్లీ ప్రజలకు,బిజెపి పార్టీ నాయకత్వానికి,బిజెపి విజయానికి తమ వంతు కృషి చేసిన కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,హెూం శాఖ మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ , కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ సహాయక మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ , రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి , జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి లకు ఆయన ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, అట్టడుగు వర్గాలను ముందుకు తీసుకువెళ్లే సంక్షేమ కార్యక్రమాలు, దేశ భద్రతపై తీసుకుంటున్న కఠిన నిర్ణయాలు ప్రజలను బీజేపీ వైపు ఆకర్షించాయన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు ఢిల్లీ ప్రజలు నిజమైన అభివృద్ధికి ఓటు వేసారని



నిరూపించాయని రాబోయే రోజుల్లో బిజెపి మరింత శక్తివంతంగా పని చేసి, ఢిల్లీని కొత్త శిఖరాలకు చేర్చేందుకు కట్టుబడి ఉంటుందని అయన పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు బిజెపి అగ్ర నాయకత్వం తో పాటు బిజెపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలని జక్కంపూడి కుమార్ పిలుపునిచ్చారు.

# దళిత స్మశానవాటిక స్థలం ఆక్రమణ

**కక్షపూరితం గానే సామజికవర్గానికి చెందిన కొందరు రైతులు ఆక్రమణ చేస్తున్నారు.**

**ఆక్రమణలు తొలగించాలంటూ గ్రామస్తులు ఆందోళన, నిరసనలు .**



**పోడూరు,ఫిబ్రవరి7,ప్రజాజ్యోతి న్యూస్.** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలంలోని అంబటివాని చెరువు, చిట్టిద గుంట మధ్యన ఉన్న దళితుల స్మశాన వాటికను కొందరు సమాజిక వర్గానికి చెందిన రైతులు ఆక్రమణకు గురి చేస్తున్నారు. స్మశాన వాటికలో శవాలను పుడ్చాలంటే స్థలం లేక నంబూరివారి గర్వు దళితులు నానా అవస్థలు పడుతున్నారు.ఈ స్మశాన వాటికను ఆక్రమించుకొని కొబ్బరి మొక్కలు,పాకలు, గడ్డి మేట్లు వేసి స్మశానా వాటికనుఆక్రమించుకుంటున్నారు. స్మశాన వాటిక స్థలాలు అక్రమణకు గురవుతున్నాయని స్థానికులు శుక్రవారం పాత్రికేయులకు అక్కడి ఉన్న పరిస్థితులు సంఘ పెద్దలు సరెళ్ల పెద్ధి రాజు, పమ్మి తాతారావు, మందా నాని, వడ్లపాటి బాబురావు, పమ్మి సుధాకర్ రావు, కొంబొత్తులవెంకటేశ్వరరావు విలేకర్లకుఈ విధంగా వివరిస్తూ గతంలో రెండు మూడు సంవత్సరాల క్రితం మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ఆధ్వర్యంలో స్మశానం వాటికిన సమస్యలను పరిష్కరించాలని పోడూరు శివారు నంబూరి వారి గరువు లో స్మశాన వాటిక ఆక్రమణలకు గురవుతున్నదని, ప్రజా ప్రతినిధులు, అధికారులు స్మశాన వాటిక ఆక్రమణలు తొలగించాలని కోరామన్నారు. ఆక్రమణలకు గురవుతున్న స్మశానవాటికను పాత్రికేయులకు చూపించారు. ఈ స్మశానవాటికను పోడూరు శివారు ప్రాంతాలైన నంబూరువారిగరువు, చిట్టీతగుంట, అంబటివాని చెరువు, చిన్న పేట, దుర్గమ్మ చెర్వు ప్రాంతాల దళితులకు సంబంధించిన స్మశాన వాటికనుఉపయోగించు కుంటున్నారనివారు తెలిపారు.దళిత స్మశాన వాటికకు ఆనుకుని ఉన్న పంటచేలు గల రైతులు స్మశాన వాటికకు సంబంధించిన స్థలమును ఆక్రమించి స్మశాన వాటిక స్థలములో తాటి మొత్తలు, చెత్తాచెదారం, వేసి,గడ్డి మేట్లు, కొబ్బరి మొక్కలు వేసి ఆక్రమిస్తున్నారని వాపోయారు.ప్రభుత్వ అధికారులకు, (రెవెన్యూ వారికి ) ఎన్ని పర్యాయాలు తెలియజేసినా నిమ్మకు నీరెత్తినట్లుగావ్యవహరిస్తున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. ఇందువలన దళిత ప్రాంతవాసులు ఎవరైనా మృతి చెందినప్పుడు

**ఆ వ్యక్తి అంతిమ**

సంస్కారాలకు స్మశానవాటికలోని ఆక్రమణలతో ఇబ్బందిగా ఉంటుందని వారు తెలిపారు. గతంలో ఒకసారి స్మశాన వాటిక ఆక్రమణల విషయమై అప్పటి తహసిల్దార్ కు విన్నవించగా తహసిల్దార్ సర్వే చేయించి స్మశాన వాటిక





స్థలానికి సరిహద్దులు నిర్ణయించి చూపించారన్నారు.అయినా ఆక్రమణలు తొలగించలేదన్నారు. ఆక్రమణలు చేసిన రైతులను కోరినా స్మశాన వాటిక స్థలంలో ఆక్రమణలు తొలగించలేదన్నారు. స్మశానవాటిక స్థలం లో గల ఆక్రమణల విషయమై గతంలోనూ ఎమ్మెల్యేగా ఉన్న పితాని సత్యనారాయణ
దృష్టికి తీసుకెళ్లగా ఆక్రమణల తొలగింపుకు హామీ ఇచ్చారని అయినాసమస్యపరిష్కరింపబడ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్మశాన వాటిక ఆక్రమణలను తొలగింప చెయ్యాలని లేనిచో ఐదు ప్రాంతాల దళిత ప్రజలు పోరాటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.దీనికి సానుకూలంగా పాత్రికేయులు స్పందించి పత్రికద్వారా సమాచారం స్థానిక ఎమ్మెల్యేపితాని సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు, అధికారులకు చేరేలా కృషి చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో ఆ ప్రాంత దళిత పెద్దలు, నాయకులు తదితరులు ఉన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షునిగా సిరిపురం బాధ్యతల స్వీకరణ..




**పాతపట్నం,ఫిబ్రవరి08, ప్రజా జ్యోతి న్యూస్** బిజెపి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షునిగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన సిరిపురం తేజేశ్వరరావు ఈ రోజు ఏకాదశి మంచి ముహూర్తం సందర్భంగా శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని 80 ఫీట్ రోడ్ లో గల ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జిల్లా కోర్ కమిటీ సభ్యుల సమక్షంలో మినిట్స్ బుక్ లో సంతకం చేసి పదవీ బాధ్యతల స్వీకరణ చేసారు. తాజా మాజీ అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు బాధ్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శవ్వాన ఉమామహేశ్వరి, ఎంబిజి నాయుడు, జాతీయ కౌన్సిల్ సభ్యుడు చల్లా వెంకటేశ్వర రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు సలాన రాఘవ రావు, చింతపల్లి దుర్గారావు గాంధి, పాలవలస వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు

## నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వాన్ని ఢిల్లీ ప్రజలు కోరుకున్నారు.

**పాతపట్నం నియోజక వర్గం ఇన్చార్జి సలాన శరత్..**



**పాతపట్నం ఫిబ్రవరి08, ప్రజా జ్యోతి న్యూస్..** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడం పాతపట్నం నియోజకవర్గంలో సంబరాలు జరుపుకునేందుకి సంతోషంగా ఉందని బిజెపి పార్టీ స్థానిక నియోజిక వర్గం ఇన్చార్జి సలాన శరత్ తెలిపారు బీజేపీ ఏపీ కార్యాలయంలో ఆనందోత్సవాలు మిన్నంటాయని, ఢిల్లీ ప్రజలు భారీగా మార్పు కోరుకున్నారన్నారు. కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజలకు తాగునీరు, సరైన రోడ్లు కూడా ఇవ్వలేకపోయారని, కేజ్రీవాల్ మంచి చేస్తారని రెండుసార్లు గెలిపిస్తే అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారని చెప్పారు. నీతి నిజాయితీతో రాజకీయం చేస్తానని గెలిచిన కేజ్రీవాల్ ఆ విధంగా చేయలేకపోయారని, అందుకే ప్రజలు ఆప్‌ను 22 సీట్లకు పరిమితం చేసి ఘోరంగా ఓడించారని తెలిపారు. అవినీతి, అక్రమాల ఆరోపణలు ఎదుర్కొవటంతో ఆమ్ ఆద్మీ పార్టీని ప్రజలు తిప్పి కొట్టారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీలో అధికారంలో ఉన్నా అవినీతి పార్టీలను ప్రజలు తరిమి కొట్టారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో దక్షిణాది రాష్ట్రాల్లో కూడా బీజేపీకి ప్రజలు అధికారం ఇస్తారని ఢిల్లీలో బీజేపీకి అధికారం కట్టబెట్టిన ప్రజలకు శరత్ ధన్యవాదాలు తెలిపారు.

## పాత్రికేయుడు శ్రీనివాస్ వివాహానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పితాని.



**పోడూరు, ఫిబ్రవరి 7,ప్రజాజ్యోతి న్యూస్.** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం గుమ్మలూరులో శుక్రవారం పాత్రికేయుడు వర్ధనపు శ్రీనివాస్ వివాహానికి మాజీమంత్రి, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఆచంట జడ్పీటీసీ సభ్యులు ఉప్పలపాటి సురేష్ బాబు, పోడూరు తెదేపా నాయకులు రుద్రరాజు రమేష్ రాజు, రాంబాబు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## తమ్మినేనికి శుభాకాంక్షల వెల్లువ

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ నేతలు**



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్,ఫిబ్రవరి 8:** ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ , శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ పరిశీలకులు తమ్మినేని సీతారాం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గ నేతలు తరలివచ్చారు.వైసిపి రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట సత్యన్నారాయణ, , వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ , రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు,జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు,పొందూరు మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ , కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కిలాన సూర్యారావు ఈ సందర్భంగా తమ్మినేనిని మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇటువంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని , భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాక్షించారు. వీరితో పాటు బొడ్డేపల్లి సర్పంచ్ ప్రతినిధి బొడ్డేపల్లి రమణ రావు , బాడాన కృష్ణా , అచ్యుత రావు ,నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు శుభాకాంక్షలు తెలిపారు

# పాలకొల్లు కళా పరిషత్ నాటిక పోటీల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ.

**పాలకొల్లు. ఫిబ్రవరి 8.ప్రజా జ్యోతి. (కొట్టి రామం )** పాలకొల్లులో మార్చి నెల 15 వ తేదీ నుండి 17వ తేదీ వరకూ పాలకొల్లు కళా పరిషత్ 16వ జాతీయ స్థాయి నాటికల పోటీలు నిర్వహించనున్నారు. ఈ నాటిక పోటీల ఆహ్వాన పత్రికను పాలకొల్లు కళా పరిషత్ అధ్యక్షుడు కె.వి.కృష్ణవర్మ శనివారం ఆవిష్కరించారు. కళా పరిషత్ గౌరవ అధ్యక్షులు మేడికొండ శ్రీనివాసరావు చౌదరి, ఉపాధ్యక్షులు డాక్టర్ కె.ఎస్.పి.ఎన్.వర్మ తోపాటు సభ్యులకు ఆయన ఆహ్వాన పత్రికలను అందజేశారు.

ఈ సందర్భంగా కె.వి.కృష్ణవర్మ మాట్లాడుతూ కళలకు నిలయమైన పాలకొల్లులో పలు నాటక పరిషత్ లు ఆరు దశాబ్దాలుగా నాటక పోటీలు నిర్వహిస్తూ నాటక రంగానికి ఎనలేని సేవలు అందించి పాలకొల్లుకు ఎనలేని గుర్తింపు తెచ్చాయన్నారు. అదే స్ఫూర్తితో ఆవిర్భవించిన పాలకొల్లు కళా పరిషత్ గత 16 ఏళ్లుగా నాటిక పోటీలు నిర్వహిస్తూ ఎంతో మంది రంగస్థల కళాకారులను ప్రోత్సాహిస్తున్నామన్నారు. ఇందుకు ప్రతీ ఏటా సహకరిస్తున్న దాతలకు కృష్ణవర్మ కృతజ్ఞతలు తెలిపారు. కళాపరిషత్ కార్యదర్శి జక్కంపూడి కుమార్ మాట్లాడుతూ నాటిక పోటీలు ఈ ఏడాది బస్ స్టాండ్ సెంటర్లో అడబాల దియేటర్స్ వెనుక ఉన్న ఖాళీ స్థలంలో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిషత్ ప్రధాన కార్యదర్శి మానాపురం సత్యనారాయణ, కోశాధికారి కొణిజేటి గుప్త, షేక్ పీర్ సాహెబ్, నడపన శ్రీనివాసరావు, జిఎస్ఎన్.రవి, రెడ్డి వాసు, సోమంచి శ్రీనివాస్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానంలో భీష్మ ఏకాదశి జయ హోమం

**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణస్వామి రాతి దేవస్థానంలో భీష్మ ఏకాదశి హోమం డాక్టర్: రమణ ఆలయ అర్చకులు రాకేష్ స్వామి చెన్నకేశవ స్వామి మాట్లాడుతూ స్వప్న నర్సింగ్ హోమ్ డాక్టర్ రమణ మేడం భీష్మ హోమం చేయడం వారి పూర్వజన్మ సుకృతం వారికి విశేషమైన పుణ్యఫలాలు లభిస్తాయి అన్నారు మహాభారతంలో సంతన మహారాజు పుత్రుడు భీష్ముడు పూర్వ నామము దేవామృతుడు భారతంలో ఒక ప్రధానమైన శక్తివంతమైన వ్యక్తి ఆ జన్మ బ్రహ్మచారి అయిన భీష్ముడు అంతే కాలంలో ఈ విష్ణు సహస్రనామం బోధించాడు ఇంద్రుడు విష్ణుమూర్తి యొక్క అనుగ్రహంతోనే రాక్షసులపై విజయాన్ని సాధించాడు తన పట్ల భక్తిని గ్రహించిన శ్రీకృష్ణుడు ఆయన పై కల అభిమానంతో ఈ ఏకాదశికి భీష్మ ఏకాదశిగా నామకరణం చేశారు ఈ రోజున అతనిని పూజించిన వారికి ఏకాదశి హోమాలు వత్తాన్ని ఆచరించిన వారికి విశేషమైన పుణ్యఫలాలు లభిస్తాయని అన్నారు అనంతరం డాక్టర్ రమణ మాట్లాడుతూ మన ప్రాంతంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం రావడమే మనం చేసుకున్న అదృష్టంగా భావిస్తూ గుడి నిర్మాణం నుండి స్వామివారి సేవకు రావడం జరుగుతుంది అని ఈరోజు భీష్మ ఏకాదశి హోమం చేయడం మా మనసుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు ఇలాంటి దేవస్థానం నిర్మించి మహా పుణ్యకార్యమైన నిత్య అన్న ప్రసాద వితరణ చేయడం ఆలయ కర్త అయినటువంటి తలారి శకుంతలమ్మ పరశురాముడు ఆదర్శ దంపతులు అభినందనీయులని అన్నారు పరశురాముడు మాట్లాడుతూ ఐదు రోజులు ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా12.2.25 బుధవారం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఉ.9 గం.లకుమహా సుదర్శన హోమం అన్న ప్రసాదాలు సా.4.గంటలకు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం 5 30 ని.లకు గరుడ వాహనంలో స్వామి అమ్మవార్ల గ్రామ రథోత్సవం మహా వైభవంగా జరుగును సమయాభావం వలన అందరిని కలవలేకపోయాము అందరూ తప్పక రావాలని అందరికీ ఇదే మా ఆహ్వానంగా భావించి రావాలని కోరుచూ ప్రతి రోజు నిత్య అన్న ప్రసాద వితరణ జరుగును ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ అధ్యక్ష కార్యదర్శులు నిత్య అన్న ప్రసాద సేవకులు తదితరులు పాల్గొన్నారు



# సుధామాధురి రామకృష్ణ దంపతులు గర్భగుడి గ్రానైట్ గుమ్మానికి విరాళం



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రతిపాడులో జాతీయ రహదారిని ఆనుకుని వివేకానంద కొండపై నిర్మాణంలో ఉన్న ఆంధ్రా భద్రాద్రి తూలగిరి శ్రీ సీతారామచంద్ర క్షేత్రాన్ని కాకినాడ నగరానికి చెందిన శ్రీకృష్ణ పరివార్ వ్యవస్థాపక అధ్యక్షులు సుధామాధురి రామకృష్ణల ఆధ్వర్యంలో భీష్మ ఏకాదశి పర్వదినాన పురస్కరించుకుని సుమారు 100 మందికి పైగా ఆంధ్రా భద్రాద్రి క్షేత్రాన్ని సందర్శించి శ్రీ భగవద్గీత పారాయణ చేశారు.ఈ సందర్భంగా శ్రీరామ సేవక్ సభ్యులు ఘన స్వాగతం పలికి గురువర్యులు సుధా మాధురి రామకృష్ణ దంపతులతో పాటు పలువురిని శాలువాలు కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా మీడియాతో సుధా మాధురి మాట్లాడుతూ భీష్మ ఏకాదశి పర్వదినాన ఆంధ్రా భద్రాద్రి తూలగిరి క్షేత్రాన్ని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని,నిర్మాణం పూర్తయి రాములోరు కొలువైన వెంటనే శ్రీకృష్ణ పరివార్ తరుపున సంపూర్ణ భగవద్గీత పారాయణ చేయడానికి అవకాశం ఇవ్వాలని కమిటీ సభ్యులను కోరారు.విశాల ప్రదేశంలో నిర్మితమవుతున్న ఈ క్షేత్రం ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ క్షేత్ర నిర్మాణంలో తమ కుటుంబ సభ్యులం కలిసి గర్భగుడిలో దశావతారాలతో ఉన్న గ్రానైట్ గుమ్మానికి సుమారు 60 వేల రూపాయలు విరాళంగా ఇస్తున్నామని, అలాగే శ్రీకృష్ణ పరివార్ సంఘ సభ్యులంతా కలిసి 5,116 రూపాయలు విరాళంగా ఇచ్చామని అన్నారు.శ్రీరాముని కృపాకటాక్షాలతో ఈ క్షేత్ర నిర్మాణానికి తమ వంతు సహకారం అందజేయడంతో పాటు ఆంధ్రా భద్రాద్రి క్షేత్ర నిర్మాణంలో పలువురిని భాగస్వాములు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ సేవక్ సభ్యులు చాట్ల పుష్పారెడ్డి,గోగుల వెంకటేశ్వరరావు,పత్రి రమణ, కంబాల నారాయణరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## భక్తులతో కళకళలాడిన అన్నవరం పుణ్యక్షేత్రం



**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బివిఎస్వి ప్రసాద్** భీష్మ ఏకాదశి సందర్భంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రముఖ అన్నవరం పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది కాబట్టి శుక్రవారం రాత్రి నుండి ఎక్కువ సంఖ్యలో భక్తులు రావడంతో కావలసిన అన్ని వసతులను ఆలయ ఈవో వీర్ల సుబ్బారావు పర్యవేక్షణలో దేవస్థానం ఉద్యోగులు సిబ్బంది భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని జాగ్రత్తలను తీసుకోవడం జరిగింది. కావున అర్ధరాత్రి 2:00 గంటల నుండి వ్రతలు దర్శనాలు ప్రారంభించడం తో పాటుగా భక్తులకు పులిహార దద్దోజనం పిల్లలకుపాలు బిస్కెట్లు పంపిణీ చేశారు ఏకాదశి సందర్భంగా 12వేలకు పైగా వ్రతములను భక్తులు ఆచరించడం జరిగింది భక్తులు చూసేందుకు గాను రామాలయం వద్ద పలు సంస్కృతిగా కార్యక్రమాలను నిర్వహించారు రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన భక్తులు దర్శనలు చేసుకొని స్వామివారి తీర్థ ప్రసాదాలు తీసుకొని ఎంతో పవిత్రమైన ఈ ఏకాదశి రోజున స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషానిచ్చిందని భక్తులు కొనియాడారు

## ఎమ్మెల్సీ ఎన్నికలపై సర్వసభ్య సమావేశం



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు ఈరోజు రౌతులపూడి మండలం రౌతులపూడి గ్రామంలో శ్రీ భవాని కన్వెన్షన్ హాల్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు హాజరయ్యారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సాధారణ ఎన్నికల తరువాత వచ్చిన ఈ ఎన్నికలు రిఫరెండం వంటివని అన్నారు కాబట్టి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలందరికీ తెలియజేసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి అత్యధిక మెజారిటీతో విజయం అందించేందుకు మనమందరం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల ఎన్డీయే కూటమి శ్రేణులు అధిక సంఖ్యలో పట్టభద్రులు పాల్గొన్నారు

## ఆశా వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి: సాకే నాగరాజు



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** గుంతకల్ పట్టణంలో స్థానిక హంపి రెడ్డి భవనంలో సిఐటియు అనుబంధ అశా వర్కర్ యూనియన్‌లి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆశా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నాగమణి సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజ్ మాట్లాడుతూ.. ఆశ వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, మట్టి ఖర్చులు కింద జీవో ఇవ్వాలని. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని. రాజకీయ వేధింపులు ఆపాలని. పి హెచ్ సి లో కొంతమంది ఆశా వర్కర్లను ఆయా లా పని చేపిస్తున్నారు. ఇలాంటి వెంటనే మానుకొని ఆయాలను నియమించాలని. వారికి రక్షణ కల్పించాలని. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే రాబోయే రోజులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించడం జరిగింది.. ఈ సమావేశంలో గుంతకల్ ఆశ వర్కర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.గుంతకల్లు ఆశ వర్కర్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా సాకే నాగరాజు ,అధ్యక్ష, కార్యదర్శులుగా భాగ్య, ప్రమీల,. కమిటీ సభ్యులుగా విమల ,రెహనా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ని శుభలేఖతో టిడిపి నాయకుడు వాల్మీకి రాజు కలవడం జరిగినది



**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** ఈరోజు 08-02-2025 తేదీన గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం ఎద్దులపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు వాల్మీకి రాజు గారు వారి తమ్ముడు వివాహానికి రావాలని గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత గుమ్మనూరు ఈశ్వర్ ని ఆలూరు పట్టణం నందు కలిసి వివాహ శుభ పత్రిక ఇచ్చి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎద్దులపల్లి టీడీపీ నాయకులు గీతా వెంకటరామిరెడ్డి, ఎద్దులపల్లి జయరాముడు, ఇమాములు, శివ, రాజు, రామాంజనేయులు పాల్గొన్నారు..

## శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి సన్నదిలో కర్ణాటక ఎమ్మెల్యే కే నెమ్మి రాజు నాయక్



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈరోజుశ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం కసాపురం. స్వామివారిని దర్శించుకున్న కర్ణాటక రాష్ట్రం విజయనగర జిల్లా హగరి బొమ్మనహళ్లి ఎమ్మెల్యే శ్రీ కె.నెమ్మిరాజ్ నాయక్ కుటుంబ సభ్యులు వారిని ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు, స్వాగతం పలికారు, అనంతరం స్వామి వారి శేష వస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. శనివారం సందర్భంగా ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు వేద పండితులు అర్చకులు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు

## కాకినాడ స్మార్ట్ సిటీ ప్రెస్క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం.



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** కాకినాడ : కాకినాడ స్మార్ట్ సిటీ ప్రెస్క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు.గురువారం జరిగిన ఎన్నికల్లో 12మందితో నూతన కార్యవర్గం ఎంపికైన సంగతి తెలిసిందేభీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా సర్పవరం శ్రీ భావనారాయణ స్వామి వారి ఆలయంలో గవర్ని%శీ%గ్ బాడీ సభ్యులు స్వాతిప్రసాద్, అంజిబాబు, సాయినాద్ తదితరులు పర్యవేక్షణలో నూతన అధ్యక్షుడు ఆర్వీ. రాజేష్(ఐ. న్యూస్),కార్యదర్శి డి. మోహన్(సిటీ కేబుల్),కోశాధికారి పి.చైతన్య(10టీవీ), ఉపాధ్యక్షులు సిహెచ్. ఎస్.పళ్లంరాజు(ఆంధ్రప్రభ),వి.గోపీనాథ్(ఎస్వీవి),జాయింట్ సెక్రటరీ ఎస్కే.చిష్టి(కెసిసి న్యూస్),డి.ఏడుకొండలు(పెన్ పవర్),కార్యవర్గ సభ్యులు గుండు శ్రీనివాసరావు(హెచ్ఎమ్ టీవీ),ఆకెళ్ళ శ్రీనివాస్(గ్రేటర్ న్యూస్),ఎంవీ. రమణ(సాక్షి టీవీ),అనసూరి సూర్యనారాయణ(టీవీ-9),ఎమ్.సత్యసాయి కిషోర్(99టీవీ), కె.మహాలక్ష్మి(నందిని)(బిఆర్కే టీవీ) క్లబ్ నియమనిబంధనలకు కట్టుబడి ఉంటామని ప్రమాణ స్వీకారం చేసి ప్రమాణ పత్రం సమర్పించారు.

# విధి నిర్వహణలో సమయపాలన పాటించాలి..

**జిల్లా కలెక్టర్ ప్రశాంతి..**

**ఇద్దరు గ్రామ సర్వేయర్ల, 12 మంది డిప్యూటీ తాహాసిల్దార్లు,మండల సర్వేయర్ల కు షో కాజ్ నోటీసు జారీ..**



**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** క్షేత్ర స్థాయిలో రీ సర్వే ప్రక్రియను నిర్దుష్టమైన మార్గదర్శకాలను అనుసరించి నిర్ణీత సమయంలో పూర్తి చెయ్యాల్సి ఉంటుందని, అందులో భాగంగా నిర్లక్ష్యం వహించిన అధికారులకు సిబ్బందికి షో కాజ్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనలు అనుసరించి సచివాలయం సర్వీసెస్ స్టేటస్ రిపోర్ట్‌ను ధృవీకరించిన తర్వాత, నిర్దిష్ట గ్రామ సర్వేయర్లు తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించడం లేదని జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చిందన్నారు. అధికారిక విధులను నిర్వర్తించడంలో నిర్లక్ష్యం మరియు ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించడంలో వైఫల్యం వల్ల జిల్లా పరిపాలనకు ఇబ్బందికరమైన పరిస్థితికి దారితీసిందన్నారు. వీటిపై వివరణ ఇవ్వాలని రాజానగరం మండలం యర్రంపాలెం గ్రామ సర్వేయర్ వి. రమేష్ కుమార్ లాగిన్‌లో ఐదు పౌర సేవలు, కానవరం గ్రామ సర్వేయర్ వై. గంగరాజు, లాగిన్‌లో నాలుగు పెండింగ్‌లో ఉండడం వల్ల జిల్లా మొత్తం పురోగతిపై ప్రభావం చూపిందన్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ రూల్స్ కి లోబడి వివరణను సమర్పించ వలసిందిగా ఆదేశించినట్లు తెలిపారు. పెరవలి , గోపాలపురం , రాజమహేంద్రవరం రూరల్ , చాగల్లు , గోకవరం , కడియం, దేవరపల్లి, నల్లజర్ల, బిక్కవోలు, కోరుకొండ, సీతానగరం, రాజానగరం , లకి చెందిన 12 మంది మండల సర్వేయర్ లు , డిప్యూటీ తహసీల్దార్ లు నిర్లక్ష్యం మరియు బాధ్యతారాహిత్యాన్ని ప్రదర్శించిన నేపథ్యంలో ఆంధ్ర ప్రదేశ్ సివిల్ సర్వీసెస్ రూల్స్ ని విధివిధానాల ఉల్లంఘన మరియు ఉన్నత అధికారుల ఆదేశాలను పాటించనందుకు క్రమశిక్షణా చర్య ఎందుకు తీసుకోకూడదో వ్రాతపూర్వక వివరణను ఇవ్వాల్సిందిగా కలెక్టర్ షో కాజ్ నోటీసు జారీ చేశారు.

## బీసీ సంక్షేమశాఖ హాస్టళ్లలో
# టెన్త్ లో వంద శాతం రిజల్ట్ రావాల్సిందే





**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**తరుచూ హాస్టళ్లను సదర్శించండి**

**జిల్లా స్థాయి బీసీ సంక్షేమశాఖాధికారులకు మంత్రి ఆదేశం**

**తిరుపతి ఫిబ్రవరి 8:** రాష్ట్రంలోనికార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా రాబోయే పదో తరగతి పరీక్షల్లో బీసీ హాస్టళ్లలో వంద శాతం మేర ఫలితాలు రావాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. ఇందుకోసం విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి స్పెషల్ క్లాస్ లు నిర్వహించాలని ఆదేశించారు. శనివారం తిరుపతిలో పద్మావతి గెస్ట్ హౌస్ లో జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత సమీక్షా సమావేశం నిర్వహించారు. మరో నెల రోజుల్లో జరగనున్న పదో తరగతి పరీక్షల నేపథ్యంలో బీసీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల విద్యార్థుల ప్రిపరేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్టళ్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులను ఒత్తిడికి గురిచేయకుండా, పరీక్షలకు సిద్ధమయ్యేలా సన్నద్ధం చేయాలన్నారు. పాఠాలపై అవగాహన కలిగేలే బోధించాలన్నారు. మెటీరియల్ అందజేయాలని, వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకం నిలబెట్టుకునేలా కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా పదో తరగతిలో ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు.

**నిధుల సమీకరణలో అలసత్వం వద్దు**

బీసీ హాస్టళ్ల అభివృద్ధికి ప్రభుత్వం అందజేసే నిధులతో పాటు సీఎస్ఆర్ ఫండ్స్, ఎంపీ ల్యాడ్స్ నిధుల సేకరించాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను మంత్రి సవిత ఆదేశించారు. సీఎస్ఆర్ ఫండ్స్ కోసం జిల్లా పరిధిలో పరిధిలో ఉన్న పరిశ్రమల యాజమాన్యాలను కలవాలన్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్ ను సంప్రదించాలన్నారు. పార్లమెంట్ సభ్యుల నుంచి ఎంపీ ల్యాడ్స్ నిధులు వచ్చేలా కృషి చేయాలన్నారు. ఎంపీలిచ్చే నిధులతో వారి పార్లమెంట్ పరిధిలో ఉన్న బీసీ హాస్టళ్ల అభివృద్ధికి వెచ్చించనున్నట్లు తెలియజేయాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అందరూ ఎంపీలకు ఎంపీ ల్యాడ్స్ నిధుల కోసం లేఖలు రాసినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే కొందరు ఎంపీలు తమ పార్లమెంట్ పరిధిలో ఉన్న బీసీ హాస్టళ్ల అభివృద్ధి నిధుల కేటాయింపునకు అంగీకారం తెలిపారన్నారు. గత బడ్జెట్ లో కేటాయించిన నిధులు వినియోగించి హాస్టళ్ల మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. దాతలను సంప్రదించి, విరాళాలు సేకరించి హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని మంత్రి సవిత సూచించారు.

**ఎప్పటికప్పుడు హాస్టళ్లను సందర్శించండి**

జిల్లా స్థాయి బీసీ సంక్షేమ శాఖాధికారులు ఎప్పటికప్పుడు తమ పరిధిలో ఉన్న హాస్టళ్లను సందర్శించాలని మంత్రి సవిత ఆదేశించారు. తప్పనిసరిగా హాస్టల్ విజిట్స్ చేయాలని, దీనికి సంబంధించిన నివేదిక తనకివ్వాలని స్పష్టంచేశారు. జిల్లాస్థాయి అధికారులు తరుచూ హాస్టళ్లు సందర్శించడం వల్ల వార్డెన్లు, ఇతర సిబ్బంది అప్రమత్తంగా ఉంటారన్నారు. గత ప్రభుత్వం పెట్టిన డైట్ బకాయిలు చెల్లించామన్నారు. విద్యార్థుల భవిష్యత్తు మన చేతిలో ఉందని, అధికారులంతా బాధ్యతాయుతంగా పనిచేయాల్సి ఉందని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఈ సమీక్షా సమావేశంలో బీసీ జిల్లా సంక్షేమ శాఖాధికారి చంద్రశేఖర్, ఏబీసీడబ్ల్యూఈవోలు బి.జ్యోత్స్న, ఐ.కృష్ణయ్య, కె.లక్ష్మీనారాయణ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ అవినీతిపై విచారణ చేయాలి

**300 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణలు ఉన్నాయి**

**అవినీతి, అక్రమాలపై విచారణ సంస్థలకు లేఖలు రాయండి,**

**జిల్లా కలెక్టర్ కి వినతి**

**డా . పోతుల నాగరాజు, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి, వ్యవస్థాపకులు విజ్ఞప్తి.**

**అనంతపురం ఫిబ్రవరి 8:** వైద్య ఆరోగ్య శాఖ లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపైన సమగ్ర విచారణ జరిపించాలని ఇక్కడ జరుగుతున్న అవినీతి, అక్రమాలపైన వెంటనే విచారణ చేసి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పోతుల నాగరాజు డిమాండ్ చేశారు ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ గారు ద్రుష్టి పెట్టాలని విన్నపం చేస్తూ, జరుగుతున్న అక్రమాలపైన, చేసిన అవినీతి పైన ఉన్నత స్థాయి సంస్థలతో విచారణ జరిపించి ప్రజలకు న్యాయం జరిగేలా, దోషులకు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని కోరడమైనది. ఒక సంవత్సరానికి 150 కోట్ల నుంచి 300కోట్ల వరకు వసూళ్లు జరుగుతుంది అని చర్చ జరుగుతుంది. అని పోతుల నాగరాజు తెలిపారు. వాస్తవమా కాదా అని విచారణ జరిపి వాస్తవాలు ప్రజలకు తెలియాలి. అధికారుల అవినీతి, అక్రమాలు లేకుంటే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయి. అని పోతుల నాగరాజు సూచించారు. దేశంలోనే అత్యంత వెనుక బడిన అనంతపురం జిల్లా లోనే ఇంత పెద్ద ఎత్తున ఒక ప్రభుత్వకార్యాలయం అక్రమ వసూళ్లకు కేంద్రం అయ్యింది అనే ఆరోపణలు బయట వినిపిస్తుంది. ఇది వాస్తవమా కాదా విచారణ జరిపించ వలసిన బాధ్యత ప్రభుత్వం పైన, విచారణ సంస్థల పైన, అవినీతి నిరోధక శాఖ, విజిలెన్స్, CID, లేదా CBI, ED, కేంద్ర విజిలెన్స్, సంస్థలకు రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు, పోతుల నాగరాజు విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా ఆశాఖ పరిధిలో ఉన్నటు వంటి అనుమతులు ఇవ్వడం కోసం, ఇచ్చిన అనుమతుల రెన్యూవల్ కోసం ఉదాహరణకు ల్యాబ్ లు, డయాగ్నస్టిక్ సెంటర్ లు, క్లీనిక్ లు, నర్సింగ్ హోమ్ లు, ఇలాంటి వాటి కోసం జిల్లా కార్యాలయ సిబ్బంది, ఉన్నత అధికారులు ఈ వసూళ్లు చేపడుతున్నారు అనేది ఒక చర్చ. ఇది యాభై వేల నుంచి ఒక లక్ష వరకు ముడుపులు ఇస్తేనే అనుమతులు లేదా రెన్యూవల్ లో జరుగుతుంది అని టాక్. ఇలాంటి సంస్థలు జిల్లా వ్యాప్తంగా ఒక వెయ్యి నుంచి పదిహేను వందల వరకు ఉన్నాయి అనేది ఒక అంచనా, ఇలాగే జిల్లా అధికారులు తనీకీ లకు వెళితే గ్రామంలో, మండల కేంద్రాలలో ప్రాక్టీస్ నిర్వహిస్తున్న RMP లను బెదిరించి వారినుండి కూడా వసూళ్లు చేపడుతున్నారు అని, టోబాకో నిర్మూలన పేరుతో జరుగుతున్న తనీకి లలో వ్యాపారం చేస్తున్న వారి నుంచి కూడా అక్రమ వసూళ్లు జరుగుతున్నాయి అని, మా ద్రుష్టికి వచ్చింది. అని పోతుల నాగరాజు తెలిపారు



ఇక ముఖ్యంగా మెడికల్ సిబ్బంది తో కూడా వారి పనులను బట్టి ధర నిర్వహించారు అని ఇది ఉద్యోగికి సెలవులు, మంజూరు చేయాలన్న, వారి ఖాతా లో GPF జమచేయాలి అన్న, వారికీ ప్రమోషన్ ఇవ్వాలి అన్న, బదీలీ చేయాలన్న, డిప్యూటేషన్ వేయాలి అన్న పనిని బట్టి వసూళ్లు ప్రక్రియ జరుగుతుంది అని ఒక పెద్ద ప్రచారం జరుగుతుంది.దీనికి అంత అక్కడ పని చేస్తున్న కొద్దీ మంది ఉద్యోగులు, ఒక ఇద్దరు డాక్టర్లు, ఇక ఇద్దరు మెడికల్ అసోసియేషన్ లో పని చేస్తున్న నాయకులు, ఇద్దరు ప్రయివేట్ నర్సింగ్ హోం లను నిర్వహిస్తున్న వారు కలసి ఈ దద్దా నిర్వహించడం జరుగుతుంది అని మా ద్రుష్టికి వచ్చింది.ఈ ముడుపులను ఎవరు ఎవరికి పంచు తున్నారో వీటి వెనుక ఎవరు ఉన్నారో, ఈ ఆరోపణలు వాస్తవమా కాదా అనేది తేల్చండి అని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు పోతుల నాగరాజు మీడియా ద్వారా అన్ని వర్గాల ను అభ్యర్థిస్తూ, ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ గారికి, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య అధికారులకి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి, రాష్ట్ర, కేంద్ర విచారణ సంస్థ లకు విజ్ఞప్తి చేస్తున్న, అదేవిధంగా అందరికి లేఖ లు కూడా రాయడం జరుగుతుంది. అని పోతులు నాగరాజు అన్నారు

## సీఎం నారా చంద్రబాబు నాయుడుని కలిసిన పండు తిరగటి



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** విజయవాడలో ముఖ్యమంత్రి నివాసం వద్ద యువ న్యాయవాది పండు తిరగటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి జూనియర్ న్యాయవాదులకి పెండింగ్లో ఉన్న న్యాయమిత్ర నిధులు విడుదల చేయాలని మరియు కాకినాడ రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయింపులో ప్రాధాన్యత కల్పించాలని కోరారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సానుకులంగా స్పందిస్తూ జరగబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికలలో కుటామి అభ్యర్థిని గెలిపించుకోవాలని మరియు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారన్నారు

## భీష్మ ఏకాదశి సందర్భంగా శ్రీశ్రీశ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లికి ప్రత్యేక అలంకరణ..

**వేలాదిగా తరలివస్తున్న భక్తులకు..**

**భక్తులకు అసౌకర్యాలు కలవకుండా ప్రత్యేక ఏర్పాట్లు..**



**ఏలూరు, ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** గాలాయగూడెం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి అమ్మవారి 68వ వార్షికోత్సవాల 5వ రోజు శనివారం భీష్మ ఏకాదశి సందర్భంగా, అమ్మవారు ప్రత్యేక అలంకరణ లో భక్తులక దర్శనమిచ్చారు. రాత్రి 9 గంటలకుఅపూర్వమైన నాలుగు నాటకములలోని అద్భుత ఘట్టాలు ప్రదర్శించారు.
మయసభ,రామాంజనేయ యుద్ధం (యుద్ధ సన్నివేశం)బాలనాగమ్మ, గయోపాఖ్యానం లోని ఘట్టాలను ప్రదర్శించారు. వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా ఉత్సవాలకు విచ్చేస్తున్న భక్తులకు ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

## ఇరువురు ఏటీఎం దొంగల అరెస్టు..



**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఏటీఎంల వద్ద సొమ్ము డ్రా చేసేందుకు వెళ్లే సమయంలో అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ పేర్కొన్నారు. ఏటీఎం కార్డులు మార్చి మోసం చేసి, వాటి ద్వారా డబ్బులు దొంగలించి వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో సుమారు 22 కేసులలో నిందితులుగా ఉన్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, 2,06,000రూపాయల నగదు, 23 ఏటీఎం కార్డు మరియు ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను డి.ఎస్.పి (సెంట్రల్ జోన్) కే. రమేష్ బాబు శనివారం మీడియా కు వివరించారు. రాజమహేంద్రవరం ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ పరిదిలో ఏటీఎం ల వద్ద కార్డు లు మార్చి మోసం చేసి దొంగతనాల పై ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్ ఎస్ కె బాజీ లాల్ ఆధ్వర్యంలో ఎస్సై శివప్రసాద్ క్రైమ్ పార్టీ కానిస్టేబుల్ ప్రదీప్ కుమార్ మరియు వీరబాబు ల తో ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో ఏటీఎం నేరాలకు పాల్పడుతున్న వెంకట భాస్కరరావు, కిరణ్ లను అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసు ల విచారణలో ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ లో 3 కేసు లతో పాటుగా రాజమహేంద్రవరం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్, రాజానగరం, రావులపాలెం, ఏలూరు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లలో మోసం చేసి దొంగిలించిన 2,06,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. భాస్కర్ రావు మీద గతంలో విజయనగరం, వైజాగ్, పెందుర్తి, విజయవాడ, భీమిలి లలో 15 కేసు లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. కిరణ్ పైన వైజాగ్, విజయనగరం లలో ఇంటి దొంగతనం కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. ఇరువురు ఒకే ఊరు వారు కావడంతో కలిసి దొంగతనాలు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. కేసులో ప్రతిభ కనపరిచిన అధికారులను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డులు ప్రకటించారు.

## మద్యం దుకాణాలు గీత కులాల వారికి కేటాయింపు

**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ బాపట్ల జిల్లా పరిధిలోని బాపట్ల రేపల్లె వేమూరు నగరం చీరాల పర్చూరు అద్దంకి ప్రొహిబిషన్ మరియు 7 ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో 2024-2026 సంవత్సరాలకు గాను 12 %గా%4 మద్యము దుకాణాలను గీత కులాల అభ్యర్థులకు కేటాయించడం జరిగినది మరియు దరఖాస్తుల స్వీకరణ శనివారం 8 సాయంత్రం 5:00 గంటలకు ముగిసింది కనుక ఈ 12 షాపులకు అప్లికేషన్ లు వేసిన దరఖాస్తుదారులు మరియు గౌడ కులస్తులు అందరు 10 వ తేదీన బాపట్ల లోని కలెక్టర్ ఆఫీసు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాలులో జిల్లా కలెక్టర్ మరియు డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ సమక్షమున లాటరీ పద్ధతిలో షాపులు కేటాయించబడును కనుక దరఖాస్తుదారులు అందరూ 10 వ తేదీ ఉదయము 8 గంటలకు కలెక్టర్ ఆఫీసు నందు పి జి ఆర్ ఎస్ హాలు వద్దకు రావలసినిదిగా జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి జి దేవదత్తు తెలియజేశారు

# గొందిరెడ్డిపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో సమస్యలు పరిష్కరించండి





- ఎమ్మెల్యే పరిటాల సునీతకు పారిశ్రామిక వేత్తల విజ్ఞప్తి
- ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో అరటి మొక్కల ల్యాబ్ ను పరిశీలించిన సునీత
- నీరు, ఐలా ఆమోదం, విద్యుత్, స్టాంప్ డ్యూటీ మినహాయింపుపై ఎమ్మెల్యేకు విజ్ఞప్తి

**అనంతపురం ఫిబ్రవరి 8:** రాప్తాడు మండలంలోని గొందిరెడ్డిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఏపీఐఐసీ ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీతకు చిరు పారిశ్రామికవేత్తలు విజ్ఞప్తి చేశారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో ఉన్న ఎలైట్ బయోటెక్నాలజీస్ వారి అరటి మొక్కల ల్యాబ్ ను ఎమ్మెల్యే సునీత సందర్శించారు. అరటి మొక్కలను తయారుచేసే విధానాన్ని, అది రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుందన్న అంశాల గురించి తెలుసుకున్నారు. ఇజ్రాయిల్ నుంచి దిగుమతి చేసుకున్న వాటితో ఇక్కడ అరటి మొక్కలు తయారు చేస్తున్నట్లు ఎలైట్ ఛైర్మన్ రాఘవేంద్ర తెలిపారు. మొత్తం 8రకాల అరటి మొక్కలను ఇక్కడ తయారు చేసి 10నెలల పాటు పెంచుతామని, ఆ తర్వాత నర్సరీలో మూడు నెలల పాటు పెంచి, ఒక సంవత్సరానికి సుమారు 30లక్షల వరకు అరటి మొక్కలను రైతులకు అందిస్తామని తెలిపారు. అరటి మొక్కలు తయారీ విధానాన్ని ఆమె ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో ఉన్న పారిశ్రామిక వేత్తలతో ఆమె సమావేశమయ్యారు. ప్రస్తుతం ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో ఉన్న పరిస్థితి గురించి తెలుసుకున్నారు. మొత్తం 50ఎకరాల్లో ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఉండగా.. ఇందులో 26.6ఎకరాలు వినియోగంలో ఉందన్నారు. 319 ప్లాట్లు వేశారని.. 239ప్లాట్లు వినియోగిస్తున్నట్లు తెలిపారు. 18యూనిట్లు ఇప్పటికే నడుస్తున్నాయని.. మరికొన్ని యూనిట్లు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అయితే ఇక్కడ 30మంది పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు నడిపేందుకు రకరకాల సమస్యలు ఉన్నట్టు చెప్పారు. ఇందులో ప్రధానంగా నీరు, విద్యుత్ సమస్యలు ఉన్నట్టు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం పరిశ్రమలకు అవసరమైన నీరును బోర్ల ద్వారా తీసుకుంటున్నామన్నారు. అయితే భూగర్భజలాలు తగ్గిపోవడంతో నీటి సమస్య ఉత్పన్నమవుతోందన్నారు. గొందిరెడ్డిపల్లి చెరువుకు పూర్తి స్థాయిలో నీరు వస్తే.. భూగర్భజలాలు పెరగడంతో పాటు.. పైప్ లైన్ వేసుకోవచ్చన్నారు. మరోవైపు ప్రస్తుతం ఉన్న విద్యుత్ లైన్ల ద్వారా సరఫరా అయ్యే విద్యుత్ ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. తరచూ పవర్ కట్, లో ఓల్టేజి సమస్య వస్తోందన్నారు. దీని వలన పరిశ్రమలు పూర్తి స్థాయిలో నడవటం లేదన్నారు. అందుకే ఇక్కడ సబ్ స్టేషన్ నిర్మాణం చేపడితే మరిన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) ఆమోదం గత సంవత్సరం నుంచి పెండింగ్ లో ఉందని.. పంచాయతీ రాజ్ విభాగంలో ఈ ఫైల్ ఉందని తెలిపారు. దీనిని త్వరగా పూర్తి చేస్తే.. మాకు సొంతంగా హక్కులు వస్తాయన్నారు. గతంలో టైటిల్ డీడ్‌ల డిపాజిట్‌పై చెల్లించాల్సిన స్టాంప్ డ్యూటీ వెయ్యి రూపాయలు మాత్రమే ఉండేది. కానీ ఇప్పుడు ప్రభుత్వం నుంచి ఆదేశాలు కానీ, జీఓ లేనప్పటికీ.. రిజిస్ట్రేషన్ శాఖ అధికంగా ఫీజు వసూళ్లు చేస్తోందన్నారు. దీనిపై స్పష్టమైన ఆదేశాలు వచ్చేలా చూడాలన్నారు. మరోవైపు రామినేపల్లి గ్రామం నుంచి ఇండస్ట్రియల్ ఎస్టేట్ వరకు 80 అడుగుల అప్రోచ్ రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న రోడ్డు చాలా చిన్నదిగా ఉండటం వలన రవాణాకు ఇబ్బంది ఏర్పడుతోందన్నారు. వీటిన్నింటిపై ఎమ్మెల్యే సునీత సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కొత్తగా మరో ఇండస్ట్రియల్ పార్కు వచ్చేలా చూస్తామన్నారు. అయితే ఇక్కడ ఏర్పాటు చేస్తున్న యూనిట్స్ లో స్థానికులకే ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు..



# ఇళ్ల పట్టాలు ఇప్పించి ఇల్లు నిర్మించండి

- ప్రజల సమస్యల పరిష్కారం కోసమే టీడీపీ ప్రజా గ్రీవెన్స్
- అర్జీలు స్వీకరించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి
- భూ సమస్యలు, ,త్రాగునీరు ,రోడ్లు డ్రైనేజీ సమస్యలపై వెల్లువెత్తిన అర్జీలు

**పుట్టపర్తి ఫిబ్రవరి 8 :** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల కోసంప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా గ్రీవెన్స్ ఏర్పాటు చేసినట్లు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు.తెలుగదేశం పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ప్రజా ఫిర్యాదుల దినోత్సవాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెల 15 రోజులకు ఒకసారి ఇలాంటి గ్రీవెన్సు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్య పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా గ్రామాల్లో ఎక్కువ విద్యుత్ సరఫరాలో ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు వచ్చిందని అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రజలకు ఆటంకం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించాలని రైతులకు సకాలంలో వ్యవసాయానికి కావలసిన ట్రాన్స్ఫార్మర్లను అందించాలని కోరారు. కొత్తగా పెన్షన్లు ఇవ్వలేదని త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కొంతమంది వృద్ధులు వితంతు మహిళలు మాజీ మంత్రికి తప్పకుండా అర్హులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ఎక్కువగా భూ సమస్యలు వివాదాలు ఎక్కువ ఉన్నాయని వీటి పరిష్కారం కోసం రెవెన్యూ యంత్రాంగం తో పాటు పోలీస్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకునే విధంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు .ప్రజా గ్రీవెన్స్ కు ఎక్కువుగా భూ సమస్యలే అధికంగా వచ్చాయి. అంతేకాకుండా త్రాగునీరు, విద్యుత్,రోడ్లు డ్రైనేజీ,ఇంటి స్థలాలు, పట్టాలు,నూతన గృహాలు, పింఛన్లు మంజూరు చేయాలని నియోజవర్గ ప్రజలు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి విన్నవించారు. గ్రీవెన్స్ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కోసం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి తరలివచ్చారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వ్యక్తిగత కారణాల కారణంగా హాజరు కాకపోవడంతో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ నాయకులు మండల కన్వీనర్లు విజయకుమార్ , మల్లి రెడ్డి, మైలె శంకర్ , సామకోటి ఆదినారాయణ ,పుట్టపర్తి పట్టణ టిడిపి యువ నాయకుడు రామారావు, మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ నాయక్ ,చెన్నకేశవులు ,కేశవ్ నాయుడు, శ్రీరామ్ రెడ్డి ఆదినారాయణ రెడ్డి బొమ్మయ్య పుల్లప్ప, నాగరాజు ,సలాం ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనుల విషయం లో అధికారులు సంపూర్ణ న్యాయం చేయాలి

రాష్ట్ర ఎస్ టి కమీషన్ మెంబర్ వడిత్యా శంకర్ నాయక్!



**చెన్నేకొత్తపల్లి**

రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు అన్ని ప్రాథమిక హక్కులు కల్పించిందని అట్టి హక్కులు ఎవరైనా కాలరాయాలని చూస్తే సాహించేది లేదని రాష్ట్ర ఎస్ టీ కమిషన్ మెంబర్ వడిత్యా శంకర్ నాయక్ పేర్కొన్నారు.చెన్నేకొత్తపల్లి మండలం గిరిజన తాండ మేకే నాయక్ తాండ, గంగినే పల్లి తాండ గ్రామాల ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు ఇప్పటికీ ఇక్కడున్న గ్రామీణ ప్రాంతాలలో వీరికి భూ సమస్యలు అనేకం ఉన్నాయని వాటిని స్థానిక తహసీల్దార్ పరిశీలించి పరిష్కరించాలని కోరారు. ముఖ్యం గా బంజారా, సుగాలి, జాతుల వారికి గిరిజన గ్రామీణ ప్రజలకు ఆయా శాఖల అధికారులు వారి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు.శనివారం ఆయన గిరిజనుల హక్కులు గురించి ఈ సమావేశం లో వివరించారు. గిరిజనులకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం ఉందని తాండ గిరిజనుల సమస్యలు గురించి ప్రధానముగా దృష్టిలో ఉంచుకొని న్యాయం చేయాలన్నారు. అలసత్వం వహిస్తే కమీషన్ తగిన చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ఏ. సురేష్ కుమార్, ఎమ్ పి డి ఓ శివ శంకరప్ప, ఆర్ ఐ ఎమ్. నరసింహ మూర్తి, ఇంకా వివిధ శాఖల అధికారులు ఆర్ డబ్లయు ఎస్ ఎపి ఎస్ పి డి సి ఎల్, సచివాలయం సిబ్బంది, ఐ సి డి ఎస్, మెడికల్ హెల్త్, పోలీస్ శాఖ తదితర శాఖ ల వారు పాల్గొన్నారు.

## కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర జన్మదినం సందర్భంగా వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న దారపనేని,బైరెడ్డి



**కనిగిరి ఫిబ్రవరి 8 :** కనిగిరి నియోజకవర్గం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదినం సందర్భంగా నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనిగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ, నిత్యం ప్రజలతో మమేకమై ఉంటూ, ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు ఆరోగ్యంపై భరోసా కల్పిస్తూ, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే స్వర్గీయ ఎన్టీఆర్ నానుడిని నిజం చేస్తున్న డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బైరెడ్డి జయరామిరెడ్డి వెంకటేశ్వర స్వామికి బంగారు ఉంగరాన్ని బహుకరించారు. టి ఎన్ ఎస్ వి ప్రకాశం జిల్లా మాజీ కార్యదర్శి పోక నాయుడు బాబు, దారపనేని రాజేంద్ర ప్రసాద్, నరసింహనాయుడు గాజులపల్లి వెంకటేశ్వర రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వారిలో ఉన్నారు.



## టిడిపి యువనేత నల్లమిల్లి మనోజ్ ని ఆశీర్వధించిన ముఖ్యమంత్రి చంద్రబాబు





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రిపోర్టర్ ఫిబ్రవరి 08:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ JRC కన్వెన్షన్ హాల్ లో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల కుమారుడు యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త ఆవుల శ్రీ గిరి ప్రకాష్ రెడ్డి సుమల దంపతుల కుమార్తె సుమేఘరెడ్డి ల వివాహా వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినవారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, మరికొందరు ముఖ్యనేతలు ఉన్నారు.

## ఈనెల 10వ తేదీన మడకశిర లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- : ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి, ఫిబ్రవరి 08 :** శ్రీ సత్య సాయి జిల్లాలోని మడకశిర నియోజకవర్గంలోని మడకశిర పట్టణంలోఈనెల 10వ తేదీన సోమవారం మడకశిర పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయము నందు జిల్లా తరహాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మడకశిర ఎమ్మార్వో కార్యాలయం నందు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 10.2.25 తేదీన (సోమవారం) పుట్టపర్తి, కదిరి, ధర్మవరం, ఆర్డీవోలు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని పై ప్రకటనలో తెలిపారు.

## రాజదాని ఢిల్లీలో బిజెపి గెలిపితో దుర్గం లో నాయకుల సంబరాలు..

- దేశం అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాలన్నా బిజెపి కే సాధ్యం..





**రాయదుర్గం ఫిబ్రవరి 8..:** దేశ రాజధాని ఢిల్లీలో జరిగినటువంటి అసెంబ్లీ ఫలితాల్లో విజయ దుందుభిని మ్రోగించిన భారతీయ జనతా పార్టీ దాదాపుగా 70 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయగా అందులో 48 అసెంబ్లీ స్థానాన్ని కైవసం చేసుకుని విజయ దుందుబిని మ్రోగించిన సందర్భంగా రాయదుర్గం పట్టణంలో జిల్లా కార్యదర్శి నాని ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు నాయకుల తో కలిసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.వినాయక కూడలి, లక్ష్మి బజార్ లో భాణ సంచా పేల్చి,స్వీట్లు పంచి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.జిల్లా కార్యదర్శి నాని మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశం మొత్తం ఎలా విస్తరిస్తున్నదో దేశ ప్రజలు గమనిస్తున్నారు. రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికలు దేశంలోనీ ప్రతి రాష్ట్రంలోనూ బిజెపి గెలుపు ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రజలందరూ ముక్తకంఠంతో ప్రతి ఒక్కరు భారతీయ జనతా పార్టీ నే ఆదరిస్తున్నారన్నారు. దేశం లో అభివృద్ధి జరగాలన్న, దేశానికి న్యాయం జరగాలన్న దేశానికి తిరిగి ఎటువంటి సంక్షేమ పథకాలు రావాలన్న కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు త్రినాథ్ (చిన్న),మండల అధ్యక్షులునాగరాజు, కిసాన్ మోర్చ వేణుగోపాల్, రవి, బూదురు రవి, మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ మీనాక్షి, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ఇన్చార్జ్ మీనాక్షి, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లాకు ప్రత్యేక ప్యాకేజీ మంజూరు చేయాలి



**అనంతపురం ఫిబ్రవరి 8:** పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజుజుని కోరిన పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కేంద్ర భారత పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజుజు ని శుక్రవారం ఎంపీల బృందంతో కలిసి, మన అనంతపురం జిల్లాకు సంబంధించిన కీలక సమస్యలను అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ వివరించారు. ఈ సందర్భంగా దేశంలో అత్యల్ప వర్షపాతం నమోదయ్యే రెండో జిల్లా అనంతపురం కావడంతో, ప్రత్యేక ప్యాకేజీ మంజూరు చేయాలని, అలాగే ఈ అంశాన్ని పార్లమెంట్‌లో చర్చించే అవకాశం కల్పించాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణవిజ్ఞప్తి చేశారు.

# సంత్ సేవలల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించుకుందాం

**వనపర్తి:** ఈనెల 15న గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలల్ జయంతి వేడుకలను వనపర్తి జిల్లాలో ఘనంగా నిర్వహించుకుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అధ్యక్షతన సంత్ శ్రీ సేవాలాల్ 286వ జయంతి వేడుకల నిర్వహణ పై గిరిజన నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ జయంతి వేడుకలను పార్టీలకతీతంగా ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికలు చేయాలని సూచించారు. ఇందులో గిరిజన సంఘాల నాయకులు, ఉద్యోగులు బాధ్యతలు తీసుకొని గిరిజన సాంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో సేవాలాల్ మహారాజ్ కు పూజలు నిర్వహించేవిధంగా చూడాలన్నారు. అధికారులు, గిరిజన సంఘం నాయకులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని సూచించారు.. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయించి వేడుకల నిర్వహణకు వనపర్తి జిల్లాకు రూ. 2.68 లక్షలు మంజూరు చేయడం జరిగింది. దీనికి అనుగుణంగా కార్యక్రమ నిర్వహణకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నిర్వహణ కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. నిర్వహణ కమిటీకి స్థానిక శాసన సభ్యులు అధ్యక్షులు గాను, జిల్లా పౌర సంబంధాల అధికారి కన్వీనర్, అదనపు కలక్టర్,



గిరిజన సంక్షేమ శాఖ అధికారి, స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ సభ్యులుగా ఉంటారు. ప్రత్యేక అధికారి జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి బీరం సుబ్బా రెడ్డి, గిరిజన సంఘం నాయకులు శంకర్ నాయక్, చంద్రు నాయక్, వాల్య నాయక్, గోవింద్ నాయక్, రాధ కృష్ణ, ఆంజనేయులు, అర్జున్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# బీజేపీని గెలిపించిన రాహుల్

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. 'బీజేపీని మరోసారి గెలిపించిన రాహుల్ గాంధీకి కంగ్రాట్స్' అంటూ పోస్ట్ పెట్టారు. దీనికి రాహుల్ గాంధీ గురించి ఆయన గతంలో మాట్లాడిన ఓ వీడియోను ట్యాగ్ చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం దిశగా దూసుకుపోతున్న నేపథ్యంలోనే కేటీఆర్ ఈ పోస్ట్ పెట్టినట్లు తెలుస్తోంది.మరోసారి బీజేపీని గెలిపించిన రాహుల్ గాంధీకి కంగ్రాట్స్ అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ ఎక్స్లో ట్రెండ్ అవుతోంది. ఈ పోస్టుకు గతంలో తాను ఇండియా టుడేకు ఇచ్చిన ఇంటర్వ్యూను కేటీఆర్ జతచేశారు. ఆ వీడియోలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీకి అతిపెద్ద కార్యకర్త ఎవరైనా ఉంటే అది రాహుల్ గాంధీనే అని ఎద్దేవా చేశారుఆ వీడియోలో కేటీఆర్ మాట్లాడుతూ.. 'రాహుల్ గాంధీకి బీజేపీని నిలువరించే సత్తా లేదు. ఒకవేళ ఆయనకు ఆ దమ్ము ఉంటే వెళ్లి ఉత్తర్రప్రదేశ్లో, గుజరాత్లో, బిహార్లో ఆ పార్టీతో కొట్లాడాలి. కానీ అలా చేయకుండా తెలంగాణకు వచ్చి బీజేపీని నిలువరించే సత్తా ఉన్న నేతలతో పోరాడతానంటారు. దేశంలో మోదీకి ఉన్న అతి పెద్ద కార్యకర్త రాహుల్ గాంధీనే. ఆయన లాంటి వ్యక్తి ఉన్నంతకాలం నరేంద్ర మోదీ ఏమైనా చేయలరు. ఎంతకాలమైనా దేశాన్ని పాలించగరు' అని అన్నారు.

**అస్త్రసన్యాసం చేసే రాహుల్ గాంధీ అసలు నాయకుడేనా?**

ప్రస్తుతం దేశంలో బీజేపీని నిలువరించేవి అవి కేవలం రీజినల్ పార్టీలు, స్ట్రాంగ్ లీడర్లైన కేసీఆర్, కేజ్రీవాల్, మమతా



బెనర్జీ స్టాలిన్ లాంటి వారు మాత్రమేనన్నారు. దేశమంతా భారత్ జోడో యాత్ర చేపట్టిన రాహుల్ గాంధీ గుజరాత్లో ఎందుకు చేయలేదని అడిగారు. మ్యాచ్ ఫిక్సింగా లేక మోదీ అంటే రాహుల్కు భయమా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు అస్త్రసన్యాసం చేసే రాహుల్ గాంధీ అసలు నాయకుడేనా అని ఎద్దేవా చేశారు. ఇలాంటి నేత ముందుండి నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ మోదీని ఏం ఎదుర్కొంటుంది, బీజేపీని ఎలా ఓడిస్తుందని ప్రశ్నించారు. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం దిశగా పయనిస్తున్న నేపథ్యంలో కేటీఆర్ చేసిన ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతోంది. మధ్యాహ్నం 12 గంటల సమయానికి బీజేపీ 45 స్థానాల్లో ఆధిక్యంతో దూసుకుపోతోంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన 36 స్థానాల మ్యాజిక్ ఫిగర్ను దాటేసింది. బీజేపీ 45 స్థానాల్లో లీడింగ్లో ఉంటే ఆమ్ ఆద్మీ పార్టీ 25 స్థానాల్లో మాత్రమే ముందంజలో ఉంది. కాంగ్రెస్తోపాటు ఇతర పార్టీలు ఇంకా ఖాతా కూడా తెరవకపోవడం గమనార్హం.

# అన్నమయ్య జిల్లాలో వేడెక్కిన గ్రూపు రాజకీయాలు

**రాయచోటి :** గ్రూపు రాజకీయాలకు అన్నమయ్య జిల్లా పెట్టింది పేరు . అధికార టిడిపితో బాటు వైకాపా లో రోజురోజుకు ఈ గ్రూపు రాజకీయాలు పెరిగిపోతున్నాయి .దీంతో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి .చివరకు జనసేన బీజేపీ లలో కూడా గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయి అంటే అన్నమయ్య జిల్లాలో రాజకీయ పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో ఒకసారి అర్థం చేసుకోవచ్చు. అన్నమయ్య జిల్లాలో రాయచోటి, రాజంపేట, కోడూరు ,పీలేరు, మదనపల్లి, తంబళ్లపల్లె నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో రాయచోటి, కోడూరు, పీలేరు, మదనపల్లి నియోజకవర్గాలు టిడిపి కైవసం చేసుకోక, రాజంపేట, తంబళ్లపల్లెలో వైకాపా అభ్యర్థులు గెలుపొందారు. ముఖ్యంగా అన్ని నియోజకవర్గాలలో అధికార టిడిపి లోనే గ్రూపు రాజకీయాలు ఎక్కువగా నడుస్తున్నాయి .ముఖ్యంగా రాయచోటిలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి ,నియోజకవర్గ టిడిపి నాయకులు ప్రసాద్ బాబుల మధ్య వర్గ పోరు రోజురోజుకు పెరుగుతోంది.

చివరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో టిడిపి నాయకుల్లో వర్గ పోరు తీవ్రతరంగా మారింది. మండలాల్లో నాయకులు సైతం గ్రూపు రాజకీయాలకు దిగుతున్నారు .మరీ ముఖ్యంగా ఈ వర్గ పోరు గ్రామాలను తాకింది. దీంతో రాయచోటి నియోజకవర్గం లోని తెలుగుదేశం నాయకుల్లో తలెత్తిన వర్గపోరుతో కార్యకర్తలు నాయకులు తీవ్ర ఇబ్బందులకుగురవుతున్నామని వాపోతున్నారు .అలాగే టిడిపి తో పాటు వైకాపాల్లోనూ వర్గ పోరు మొదలైంది .మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఇటీవల తెలుగుదేశం పార్టీ వీడి వైకాపాలో చేరిన రమేష్ రెడ్డి మధ్య వర్గ పోరు ప్రారంభమైందని నియోజకవర్గంలోని పలువురు నాయకులు చర్చించుకుంటున్నారు. అలాగే రాజంపేటలో టిడిపిలో వర్గ పోరు పతాక స్థాయికి చేరుకుంది .టిడిపి అభ్యర్థిగా నిలబడిన సుగవాసి బాలసుబ్రమణ్యం వైకాపా అభ్యర్థి అమర్నాథ్ రెడ్డి చేతిలో ఓడిపోయారు .అయితే టిడిపిలో బాలసుబ్రమణ్యం అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షుడు జగన్మోహన్ రాజుల



మధ్య తీవ్రస్థాయిలో వర్గ పోరు నడుస్తోంది. ఇటీవల కాలంలో రెండు మూడు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ఈ ఇరువురు నాయకులు మధ్య విభేదాలు తలెత్తి వారి వారి అనుచరులు బాహాటంగానే వాదులాటకు దిగారు . అలాగే మరో టిడిపి నాయకుడు బత్యాల చెంగల్ రాయుడు తో కూడా వర్గ పోరు ఉందని నియోజకవర్గంలోని కార్యకర్తలు మదనపడుతున్నారు .వీరి పరిస్థితి ఇలా ఉంటే వైకాపాలను ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మల్లికార్జునరెడ్డిల మధ్య వర్గ పోరు నెలకొంది. చివరకు జనసేన లోను రాజంపేట నియోజకవర్గ నియోజకవర్గం లో గ్రూపు రాజకీయాలు ప్రారంభమయ్యాయి. కోడూరు లోను జనసేన ఎమ్మెల్యే శ్రీధర్ టిడిపి టిడిపి ఇన్చార్జ్ రూపనంద్ రెడ్డి మధ్య గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయని ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు అంగీకరిస్తున్నారు. వైకాపాలో మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మండల నాయకుల మధ్య వర్గ పో రుతో అంతరం పెరిగిపోతోంది .

అలాగే మదనపల్లెలో టిడిపిలో వర్గపూరు గ్రూపు రాజకీయాలు రోజురోజుకు ముదురుతున్నాయి .ఎమ్మెల్యే షాజహాన్ భాష మాజీ ఎమ్మెల్యే దోమలపాటి రమేష్, టిడిపి నియోజకవర్గ నాయకులు శ్రీరామ్ చిన్నబాబుల మధ్య గ్రూపు రాజకీయాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. తక్షణమే ఈ గ్రూపు రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టకపోతే నియోజకవర్గంలో టిడిపి పార్టీ పరిస్థితి బలహీనపడుతుందని టిడిపి కార్యకర్తలు వాపోతున్నారు .అలాగే వైకాపా మాజీ ఎమ్మెల్యే జాకీర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన నిస్సార్ అహ్మద్ ల మధ్య గ్రూపు రాజకీయాలు నడుస్తున్నాయి. అలాగే తంబళ్లపల్లె నియోజకవర్గంలోనూ టిడిపిలో గ్రూపు రాజకీయాలు తీవ్రతరం అయ్యాయి. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన జయ చంద్ర రెడ్డికి మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ గ్రూపుల మధ్య వర్గపోరు పెరిగింది వైకాపా ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి తో మండల వైకాపా నాయకుల మధ్య సఖ్యత లేదని గ్రూపు రాజకీయాలు నడుస్తున్నాయని వైకాపా నాయకులు చర్చించుకుంటున్నారు .ఇక పీలేరు నియోజకవర్గంలో ఇటు టిడిపిలోనూ అటు వైకాపాలు వర్గ పోరు కొంతమేర తక్కువగా ఉంది ..మొత్తం మీద టిడిపి ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డికి వర్గ పోరు లేకపోయినా మండలంలోని టిడిపి నాయకుల మధ్య వర్గపోరు ఉందంటున్నారు. అలాగే వైకాపాలో వైకాపా ఇన్చార్జ్ చింతల రామచంద్రారెడ్డి కి ఎవరితోనూ గ్రూపు రాజకీయాలు లేకపోయినప్పటికీ గ్రామాలలో మండలాలలో వైకాపా నాయకులు మధ్య తలెత్తుతున్న విభేదాలతో తల పట్టుకుంటున్నారని కార్యకర్తలు మదన పడుతున్నారు

## క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### ఎమ్మెల్యే మేఘారెడ్డి.

**వనపర్తి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, యువత ఉన్నత చదువులతోపాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణం 22వ వార్డు బాలాజీ నగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన బాక్స్ క్రికెట్ క్రీడా ప్రాంగణాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఇంత పెద్ద బాక్స్ క్రికెట్ ప్రాంగణాన్ని ఏర్పాటుచేసి క్రీడా శిక్షణను ఇస్తున్న యువకులు చంద్రకాంత్, సాయికాంత్ భాను ప్రకాష్, గిరీష్ లను ఎమ్మెల్యే అభినందించారు. ఆసక్తిగల క్రికెట్ క్రీడాకారులు ఈ క్రీడా ప్రాంగణాన్ని సద్వినియోగం చేసుకోవాలని



ఎమ్మెల్యే సూచించారు.క్రీడల వలన జాతీయ అంతర్జాతీయ స్థాయిలోను గుర్తింపు పొందవచ్చునని దాంతో జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, సొంత గ్రామానికి పేరు ప్రఖ్యాతలు చేకూరుతాయని ఎమ్మెల్యే అన్నారు. బి×యువకులుఉన్నత ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూనే ఇలాంటి స్వయం ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల భవిష్యత్తు బాగుంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్ జిల్లాయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, మాజీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిండా ముంచిన నలిలీ విత్తనాలు

**నల్గొండ :** సూర్యాపేట జిల్లాలో నకిలీ వరి విత్తనాలు కొని సాగుచేసిన రైతులు నిలువునా మోసపోయారు. వరి నాట్లు వేసిన రెండు నెలలోపే వరి కంకులు బయటికి వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని అన్నదాతలు కన్నీటి పర్యంతమయ్యారు. సూర్యాపేట జిల్లా పరిధిలోని చివ్వెంల, పెన్ పహాడ్, సూర్యాపేట, మోతే మాండలాల్లో పెద్ద ఎత్తున రైతులు మోసపోయారు. గ్రామాల్లో తిరిగి దిగుబడి ఎక్కువగా వస్తుందని, నకిలీ వరి విత్తనాలను రైతులకు ప్రైవేట్ కంపెనీల ఏజెంట్లు అంట కట్టినట్లు రైతులు వాపోతున్నారు. మాములుగా నాటు వేసిన 90 రోజుల్లో వరి ఈని, వరి కంకులు బయటికి వస్తాయి.. ఈ నకిలీ విత్తనాల వల్ల 45 రోజుల్లోనే వరి కంకులు బయటికి వచ్చి మొత్తం తాలులుగా మారిపోయిందని కన్నీటి పర్యంతం అవుతున్నరు. తమకు న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నరు.

## సీఐ భార్యను విచారించిన పోలీసులు

**నల్గొండ :** శాలిగౌరారం మండలం, ఊటుకూరులో ఉద్రిక్తత శుక్రవారం అర్ధరాత్రివరకు ఉద్రిక్తత నెలకింది. అబిడ్స్ లో సీఐ గా పనిచేస్తున్న కుంభం నరసింహకు, అతని తన భార్య సంధ్య కు కొంతకాలంగా కుటుంబ గొడవలు కొనసాగుతున్నాయి. తన బిడ్డను భార్య కిడ్నాప్ చేసిందని సిఐ సరూర్నగర్ పిఎస్ లో భార్యపై కేసు పెట్టాడు. పోలీసులు ఊటుకూరుకు చేరుకొని రెండు గంటలుగా భార్య సంధ్యని విచారించారు. పాప తన వద్ద ఉందని చెప్పి, పోలీసులకు చూపించినప్పటికి తనను వేధిస్తున్నారని భార్య సంధ్య ఆవేదన వ్యక్తం చేస్తోంది. తన భర్త అదనపు కట్నం కోసం వేధిస్తూ.. పిల్లలను దూరం చేస్తున్నాడని భార్య ఆరోపించింది. భార్యాభర్తల వ్యవహారంపై కోర్టులో కేసు నడుస్తుందని తెలిపింది. తన భర్త అబిడ్స్ సిఐ కుంభం నరసింహ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. .

## నరసాపురంలో తగ్గిన ఉద్రిక్తత..

## కొనసాగుతున్న పోలీసుల పికెటింగ్

**నరసాపురం :** నరసాపురం పట్టణంలో రెండు వర్గాల మధ్య చోటుచేసుకున్న ఘర్షణ తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. దీనికి సంబంధించి స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పట్టణం అరుంధతి పేటకు చెందిన ఒక యువకుడు ఈ నెల 6న ద్విచక్రవాహంపై వివాహానికి వెళు తున్నాడు. వెళ్లే మార్గంలో వేరే వర్గానికి చెందిన కొంతమంది యువకులు వాహనాలు అడ్డుగా పెట్టారు. దీంతో అక్కడ వాగ్వివా వాగ్వాదం చోటుచేసుకుంది. వివాహానికి వెళు తున్న యువకుడును వాహనాలు అడ్డు పెట్టిన వర్గం యువకులు తరిమికి వెళ్ళారు.యువకుడు వర్గం ప్రతి ఘటించడం తో ఘర్షణ జరిగింది. పోలీసులు చర్యలు తో వివాదం సద్దు మన్నిగింది.ఈ రోజు తిరిగి మళ్లీ రెండు వర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. కర్రలు, ఆయుధాలు, రాళ్లు తో దాడులకు పాల్పడ్డారు.సమాచారం తెలుసుకున్న డీఎస్పీ శ్రీ వేద, ట్రైనీ డీఎస్పీ తో కలసి సంఘటన స్థలానికి చేసుకుని పరిస్థితి నీ అదుపులోకి తీసుకువచ్చారు.రెండు ప్రాంతాల్లో పోలీసు పికిటింగ్ ఏర్పాటు చేశారు.

## తులం బంగారం అడుగుతున్నారు

## ఎమ్మెల్యే దానం నాగేందర్

**హైదరాబాద్ :** కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులు పంపిణి చేస్తుంటే ప్రజలు తులం బంగారం అడుగుతున్నారని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికలు హామీ మేరకు తులం బంగారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా. తులం బంగారం విషయం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోతా, తులం బంగారం వచ్చేలా చేస్తా. నేను ఎప్పుడు ప్రజల పక్షానే ఉంటా. హైడ్రా ప్రజలను ఇబ్బంది పెడితే నేను ప్రజల వైపు ఉన్నాను. 50, 80 గజల్లో పేదలు ఇళ్ళు కట్టుకుంటే వారి ఇబ్బంది పెట్టవద్దని తహసీల్దార్లను కోరుతున్నానని అన్నారు..

## అవినీతి పార్టీని ప్రజలు ఊడ్చేశారు

**హైదరాబాద్ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ హవా కొనసాగుతోంది. ఆధిక్య స్థానాల్లో బీజేపీ మ్యాజిక్ ఫిగర్ 36ను దాటేయడంతో కాషాయ పార్టీ నేతలు సంబరాలు చేసుకుంటున్నారు. అధికార ఆప్ 28 స్థానాల్లో ఆధిక్యంలో నిలిచి, ఎదురీదుతోంది. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీకి మెజార్టీపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని తాము ముందే ఊహించామన్నారు. ఢిల్లీ ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీని చీపురుతో ఊడ్చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆయన శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ఢిల్లీలో ఆప్ నేతలు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా, తప్పుడు వాగ్దానాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు తమకు వద్దని ఢిల్లీ ప్రజలు ఆప్ను వద్దనుకున్నారు. అవినీతి, అక్రమాలతో జైలుకు వెళ్లిన వ్యక్తిని ఢిల్లీ తిరస్కరించింది. మేధావి వర్గం అంతా బీజేపీకి ఓటు వేశారు. రాష్ట్రపతిని, ప్రధానిలను ఎదిరించి వారికిష్టం వచ్చినట్లు ఢిల్లీలో కేజ్రీవాల్ పాలించింది. ప్రజాస్వామ్య పరిపాలన రావాలని ఆశించి, హస్తిన ప్రజలు ఢిల్లీలో ఆప్ ను చీపురుతో ఊడ్చేశారు.బీజేపీకి అధికారంతో ఢిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తుంది. చేసే తప్పులను వ్యతిరేకిస్తే తమ పార్టీ ఎమ్మెల్సీలపై వేటు వేస్తున్నారు. దీనిపై మేం ప్రశ్నించాం. త్వరలో తెలంగాణలో 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుంది. భవిష్యత్తులో తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని' కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.ఆప్ పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే న్యూఢిల్లీ నియోజవర్గం నుంచి పోటీ చేసినా మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సైతం బీజేపీ హవాను అడ్డుకోలేకపోతున్నారు. ఢిల్లీ నియోజకవర్గంలో కేజ్రీవాల్ ఆధిక్యం సాధించడానికి ఆపసోపాలు పడుతున్నారు. 8 రౌండ్లు ముగిసేసరికి బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ ఆధిక్యంలో ఉన్నారు. పర్వేశ్ కి 16903 ఓట్లు కాగా, కేజ్రీవాల్ కు 16473 ఓట్లు పోలయ్యాయి. మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్ కు 2812 ఓట్లు రాగా, మూడో స్థానంలో నిలిచారు.



# రాత్రి నిద్రకు ముందు కొత్తిమీర నీరు గ్లాసుడు తాగారంటే..


కొత్తిమీరలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు ఎన్నో ఉన్నాయి. ఇందులోని యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఎన్నో సమస్యలను పరిష్కరిస్తుంది. కొత్తిమీర ఆకులను రోజంతా నీటిలో నానబెట్టి, నిద్రకు ముందు తాగితే అద్భుత ప్రయోజనాలు పొందొచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు. దీనిలోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. కొత్తిమీర అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలతో నిండిన శక్తివంతమైన ఆకుకూర. ఇది వంటకు మాత్రమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగపడుతుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఎన్నో సమస్యలను పరిష్కరిస్తుంది. కొత్తిమీర ఆకులను రోజంతా నీటిలో నానబెట్టి, నిద్రకు ముందు తాగితే అద్భుత ప్రయోజనాలు పొందొచ్చు. అజీర్ణం, ఉబ్బరం నివారించడానికి, రాత్రిపూట ఆహారంలో కొత్తిమీర తీసుకోవచ్చు. దీనిలోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన ప్రేగులను అందిస్తుంది. కొత్తిమీర శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడే నిర్విషీకరణ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది మూత్రపిండాల పనితీరును ప్రేరేపిస్తుంది. ఇది రక్తాన్ని కూడా శుద్ధి చేస్తుంది. కొత్తిమీర నీరు మధుమేహం ఉన్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కొత్తిమీర నీరు తక్కువ కేలరీల పానీయం. ఇది జీవక్రియను పెంచుతుంది. కొవ్వును తొలగించడంలో సహాయపడుతుంది. పడుకునే ముందు దీన్ని తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం తగ్గుతుంది. కాలక్రమేణా బరువు తగ్గడాన్ని ప్రోత్సహిస్తుంది. కొత్తిమీరలో ప్రశాంతత కలిగించే లక్షణాలు ఉన్నాయి. ఇది ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది మంచి నిద్రకు సహాయపడుతుంది. అందుకే రాత్రిపూట దీన్ని తాగడం వల్ల నాడీ వ్యవస్థకు విశ్రాంతి లభిస్తుంది. ప్రశాంతమైన నిద్రను ప్రోత్సహిస్తుంది. విటమిన్లు అధికంగా ఉండే కొత్తిమీర నీరు రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. ఆక్సీకరణ ఒత్తిడి, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది.

# గుమ్మడి గింజలతో అద్భుత ప్రయోజనాలు!




గుమ్మడి గింజలు చిన్నగా కనిపిస్తాయి కానీ చాలా పోషకాలు ఉంటాయి. మన ఆరోగ్యానికి చాలా ఉపయోగపడతాయి. పాత కాలం నుండి ఇప్పటి వరకు వీటిని తింటూనే ఉన్నారు. ఇవి నిజంగా సూపర్ ఫుడ్ లాంటివి. గుమ్మడి గింజలు పోషకాలతో నిండిన చిన్న విత్తనాలు. వీటిలో ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. గుమ్మడి గింజలు మన ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా మేలు చేస్తాయి. గుమ్మడి గింజల్లో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి శక్తిని పెంచడమే కాకుండా కండరాల మరమ్మత్తుకు సహాయపడతాయి. గుమ్మడి గింజల్లో ట్రిప్టోఫాన్ అనే అమినో యాసిడ్ ఉంటుంది. ఇది నిద్రను ప్రోత్సహిస్తుంది. ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లకు గుమ్మడికాయ గింజలు మంచివి. గుమ్మడికాయ గింజలు విటమిన్ కె, విటమిన్ ఇ వంటి పోషకాలతో పాటు ఆరోగ్యకరమైన విటమిన్లు, ఖనిజాలు కలిగి ఉంటాయి. గుమ్మడి గింజలు గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిలో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుమ్మడి గింజల్లోని యాంటీఆక్సిడెంట్లు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. గుమ్మడి గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది మలబద్ధకం నివారణకు కూడా ఉపయోగపడుతుంది. గుమ్మడి గింజల్లో కేలరీలు ఎక్కువ ఉండడం వల్ల బరువు పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి వీటిని మితంగా తీసుకోవాలి. గుమ్మడి గింజలు 5 గ్రాముల మించి తినకూడదు. వాటిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. గుమ్మడికాయ గింజలను పచ్చిగా, ఎండబెట్టి, పొడిచేసి వాటిని సలాడ్లో కలిపి తీసుకోవచ్చు. వీటిని వేయించి కూడా తినవచ్చు. ఇకపై గుమ్మడికాయ చెక్కుతున్నప్పుడు లేదా ఏదైనా తినాలనిపించినప్పుడు ఈ గింజల్ని పడేయకండి. వీటిని తినడం వల్ల మన ఆరోగ్యానికి చాలా మంచిది. వీటిని ఎలా తిన్నా మనకు ఉపయోగమే. గుమ్మడి గింజలు చిన్నవి అయినా మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. గుమ్మడి గింజలు ఆరోగ్యానికి చాలా మంచివి.

# ముల్లంగి జ్యూస్ తాగితే ఏమవుతుంది?



ముల్లంగి.. సాధారణంగా కూరగాయగా ఉపయోగించే ఒక దుంప. దీనిని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసి, నీరు పోసి గ్రైండ్ చేసి వడకట్టి రసంగా తీసుకోవచ్చు. రుచికి అలవాటు పడే వరకు కొద్దిగా నిమ్మరసం కలుపుకోవచ్చు. ముల్లంగిని గ్రైండ్ చేసి మింగితే గొంతు బొంగురుపోతుంది. ముల్లంగిని గ్రైండ్ చేసి ఫిల్టర్ చేసి కొంత సమయం తర్వాత తినాలి. ముల్లంగి రసం తరచుగా తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది శరీరానికి ఒక దివ్యౌషధంగా పనిచేస్తుంది. ఆరోగ్య ప్రయోజనాల గురించి పూర్తి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. ముల్లంగి రసం తాగడం వల్ల కడుపు శుభ్రం అవుతుంది. రక్తంలోని వ్యర్థాలు తొలగిపోతాయి. ఎముకలు దృఢంగా ఉంటాయి. రాత్రి భోజనంలో తిన్న ఆహారాన్ని జీర్ణం చేస్తుంది. ముల్లంగిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. అదేవిధంగా మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఇది పేగు కదలికలను మెరుగుపరుస్తుంది. ముల్లంగిలో ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. వారానికి ఒకటి లేదా రెండుసార్లు జ్యూస్ లాగా తీసుకోవచ్చు. ముల్లంగిలో విటమిన్ సి, పొటాషియం, ఫోలేట్ వంటి పోషకాలు కూడా ఉంటాయి. ఇవి శరీరానికి కావలసిన ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఫోలేట్ కణాల అభివృద్ధికి ముఖ్యమైనది. జ్యూస్ తాగడం మొదలుపెట్టాక శరీరం కాస్త అలసటగా అనిపిస్తుంది. ఎందుకంటే పొట్ట ప్రాంతంలో పేరుకుపోయిన కొవ్వును కరిగిస్తుంది. అప్పుడు క్రమంగా శరీరాన్ని బలోపేతం చేయండి. వ్యాయామం, సరైన ఆహారం తీసుకోవడం ద్వారా శరీరాన్ని బలోపేతం చేసుకోవచ్చు. ముల్లంగి రసం కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. కానీ ఇది బరువు తగ్గడానికి ఒక మాయా పరిష్కారం కాదు. ఆరోగ్యకరమైన బరువు తగ్గడానికి సమతుల్య ఆహారం తీసుకోవాలి. దాంతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం అవసరం. ముల్లంగి రసం ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే వైద్య సలహా తీసుకోవడం ఉత్తమం. ప్రతిరోజు కాకుండా వారానికి ఒకటి రెండు సార్లు తీసుకోవడం మంచిది. అలాగే మోతాదు మించకుండా తీసుకోవాలి. కొంతమందికి ముల్లంగి రసం పడకపోవచ్చు. అలాంటివారు వైద్యుని సంప్రదించి తీసుకోవడం మంచిది.



# ఉల్లితో ఎన్ని ప్రయోజనాలో తెలుసా?

ఉల్లిపాయను వంటల్లోనే కాకుండా ఎన్నో ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చు. ఆరోగ్య పరంగా, అందాన్ని మెరుగుపరచడంలో, నిత్యజీవిత సమస్యల్ని పరిష్కరించడంలో ఉల్లిపాయకు ప్రత్యేక స్థానం ఉంది. ఇది రుచిని మాత్రమే కాకుండా శరీరానికి ఎంతో మేలు చేసే పోషకాలను అందిస్తుంది. దగ్గు, జలుబు నుంచి జుట్టు సంరక్షణ వరకూ ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. వంట చేసేటప్పుడు కొన్ని సార్లు ఆహారం మాడిపోవడం వల్ల దుర్వాసన వస్తుంది. దీన్ని తొలగించేందుకు చిన్న చిట్కా ఉంది. ఉల్లిపాయ ముక్కలను స్టవ్ దగ్గర ఉంచితే అవి మాడిన వాసనను గ్రహించి ఇంట్లో హాస్పిటాలిటీ వాతావరణాన్ని తీసుకువస్తాయి. చాలా మంది ముఖంపై మొటిమలతో ఇబ్బందిపడతారు. ఈ సమస్యను తగ్గించేందుకు ఉల్లిపాయ సహాయపడుతుంది. ఉల్లిపాయ ముక్కను మొటిమ ఉన్న ప్రదేశంలో నెమ్మదిగా రుద్దాలి లేదా రాత్రంతా ఉంచి ఉదయాన్నే కడిగేయాలి. ఇందులోని సల్ఫర్ కణజాలాన్ని శుభ్రపరిచి, మొటిమల్ని తగ్గించడంలో సహాయపడుతుంది. జుట్టు సమస్యలు ఎదుర్కొంటున్నారా? అయితే ఉల్లిపాయ రసాన్ని లేదా ఉల్లిపాయ నూనెను జుట్టుకు అప్లై చేయండి. ఇందులోని సల్ఫర్ జుట్టు కుదుళ్లను బలంగా మార్చి పెరుగుదలను మెరుగుపరుస్తుంది. మనలో చాలా మందికి దగ్గు, జలుబు సమస్యలు ఎక్కువగా వస్తాయి. మందులు వాడినా సరైన ఫలితం కనిపించకపోతే ఉల్లిపాయను ట్రై చేయవచ్చు. ఒక ఉల్లిపాయను ముక్కలుగా కట్ చేసి మంచం దగ్గర ఉంచితే నిద్రలో శ్వాస తీసుకునే సమయంలో ఉల్లిపాయ వాసన సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. గొంతు నొప్పి ఉంటే ఉల్లిపాయ రసాన్ని తేనెతో కలిపి తీసుకుంటే తక్షణ ఉపశమనం లభిస్తుంది. కొత్తగా ఇంటికి రంగు వేయించిన తర్వాత కొన్ని రోజులు దాని వాసన అసహనంగా ఉంటుంది. దీన్ని తొలగించేందుకు నాలుగు ఉల్లిపాయలను ముక్కలుగా కోసి గదిలో ఉంచితే వాసన తగ్గిపోతుంది. కారు గ్లాస్‌పై మంచు పేరుకుపోయి డ్రైవింగ్ కష్టంగా మారుతుంది. దీని కోసం రాత్రిపూట ఉల్లిపాయ ముక్కలను కారు విండోపై రుద్దితే మంచు పేరుకోకుండా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

## బిజినెస్

### ఎల్ఐసీ లాభం రూ.11,056 కోట్లు

ప్రభుత్వ రంగంలోని భారతీయ జీవిత బీమా కార్పొరేషన్ (ఎల్ఐసీ) డిసెంబరుతో ముగిసిన తృతీయ త్రైమాసికంలో రూ.11,056 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికం (రూ.9,444 కోట్లు)తో పోల్చితే లాభం 17 శాతం వృద్ధి చెందింది. డిసెంబరు త్రైమాసికంలో వ్యయ నిష్పత్తి తగ్గటం ఎంతగానో కలిసి వచ్చిందని ఎల్ఐసీ పేర్కొంది. కాగా త్రైమాసిక సమీక్షా కాలంలో నికర ప్రీమియం ఆదాయం రూ.1,17,017 కోట్ల నుంచి రూ.1,06,891 కోట్లకు తగ్గింది. మరోవైపు మొత్తం ఆదాయం కూడా రూ.2,12,447 కోట్ల నుంచి రూ.2,01,994 కోట్లకు తగ్గింది. ఈ కాలంలో వ్యయా లు రూ.18,194 కోట్ల నుంచి రూ.14,416 కోట్లకు తగ్గాయి. వినియోగదారుల అవసరాలకు తగ్గట్టుగా ఉత్పత్తుల్లో మార్పులు చేయటంతో పాటు వ్యూహాత్మకంగా వ్యవహరించటం ఎంతగానో కలిసివచ్చిందని ఎల్ఐసీ ఎండీ, సీఈఓ సిద్ధార్థ మొహంతి తెలిపారు.

### ఈ కారుపై రూ. 70,000 వరకు తగ్గింపు!




భారత కార్ల మార్కెట్‌లో కార్ల ధరలు పెరుగుతూనే మరోవైపు కార్లపై తగ్గింపులు అమ్మకాలను పెంచుతూనే ఉన్నాయి. మారుతీ సుజుకి నుండి టాటా మోటార్స్ వరకు కార్లపై చాలా మంచి తగ్గింపు ఆఫర్లు ఉన్నాయి. ఈ నెలలో ఎవరైనా కొత్త కారు కొనాలని ఆలోచిస్తున్నట్లయితే టాటా ఒక భారీ ఆఫర్‌ను ప్రకటించింది. టాటా ఫిబ్రవరి 2025లో తన ఎలక్ట్రిక్ కారు పంచ్ ఈవీ పై రూ.70,000 వరకు తగ్గింపును ఆఫర్ చేసింది. టాటా మోటార్స్ ఎంవై2024 మోడల్ పంచ్ ఈవీ పై గరిష్టంగా 70,000 రూపాయల వరకు తగ్గింపును అందిస్తోంది. అయితే ఎంవై2025 మోడల్‌కు 40,000 రూపాయల వరకు తగ్గింపు లభిస్తోంది. డిస్కౌంట్ గురించి మరింత సమాచారం కోసం కస్టమర్‌లు తమ సమీప డీలర్‌షిప్‌ను సంప్రదించవచ్చు. ఆటోకార్ ఇండియాలో ప్రచురితమైన వార్త ప్రకారం డిస్కౌంట్ గురించి సమాచారం బయటికి వచ్చింది. టాటా పంచ్ ఈవీ ఎక్స్-షోరూమ్ ధర టాప్ మోడల్ కోసం రూ. 9.99 లక్షల నుండి రూ. 14.29 లక్షల వరకు ఉంటుంది. ఈ కారు 2 బ్యాటరీ ప్యాక్‌లతో అందించనున్నారు. దీని పరిధి 315 కిమీ, 421 కిమీ. ఇది రోజువారీ ఉపయోగం కోసం ఒక గొప్ప వాహనం. ఫీచర్ల గురించి చెప్పాలంటే.. ఇందులో 10.25-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఎయిర్ ప్యూరిఫైయర్, సన్‌రూఫ్ కూడా ఉన్నాయి. భద్రత కోసం కారులో 6-ఎయిర్‌బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, 360-డిగ్రీ కెమెరా వంటి ఫీచర్లు ఉన్నాయి. టాటా పంచ్ ఈవీ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర టాప్ మోడల్ కోసం రూ. 9.99 లక్షల నుండి రూ. 14.29 లక్షల వరకు ఉంటుంది.

# రుణగ్రహీతలకు రిలీఫ్

## 6.25 శాతానికి తగ్గిన రెపో రేటు



రుణగ్రహీతలకు శుభవార్త. గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లతో పాటు ఇప్పటికే తీసుకున్న రెపో ప్రామాణిక రుణాలపై ఈఎంఐల భారం కూడా తగ్గనుంది. ఎందుకంటే, కీలక వడ్డీ (రెపో) రేటును 0.25 శాతం తగ్గిస్తున్నట్లు ఆర్‌బీఐ శుక్రవారం ప్రకటించింది. దాంతో రెపో రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి దిగివచ్చింది. రెపో రేటును తగ్గించడం ఐదేళ్ల (2020 మే) తర్వాత ఇదే తొలిసారి. రెండున్నరేళ్ల సుదీర్ఘ యథాతథ స్థితి తర్వాత రెపోను సవరించడం కూడా ఇదే మొదటిసారి. అంతేకాదు, ఆర్‌బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు చేపట్టాక నిర్వహించిన తొలి ద్రవ్యపరపతి సమీక్షలోనే రేటు తగ్గింపునకు శ్రీకారం చుట్టడం మరో విశేషం. ద్వైమాసిక ద్రవ్యపరపతి సమీక్షలో భాగంగా సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన ఆరుగురు సభ్యుల మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) మూడు రోజులపాటు సమావేశమైంది. వృద్ధికి ఊతమిచ్చేందుకు వడ్డీ రేటును పావు శాతం తగ్గించాలని సభ్యులు ఏకగ్రీవంగా ఓటేశారు. పరపతి విధానంపై తటస్థ వైఖరిని మాత్రం అలాగే కొనసాగించాలని కమిటీ నిర్ణయం తీసుకుంది. అత్తెసరు ఆదాయం, ధరాఘాతంతో సతమవుతున్న మధ్య తరగతి వర్గాలపై కేంద్ర ప్రభుత్వం ఈసారి బడ్జెట్లో వరాల జల్లు కురిపించింది. కొత్త పన్ను విధానాన్ని ఎంచుకునే వారికి రూ.12 లక్షల వరకు వార్షికాదాయంపై పన్ను ఊరట కల్పించింది. తాజాగా ఆర్‌బీఐ సైతం రుణగ్రహీతల కోసం వడ్డీ భారాన్ని తగ్గించింది. ఈ ఏడాది ఏప్రిల్ 7-9 తేదీల్లో తదుపరి సమీక్షను నిర్వహించనున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. చాలాకాలంగా ఎదురుచూస్తున్న రుణగ్రహీతలకు రెపో తగ్గింపుతో కొంత ఉపశమనం లభించనుందని, ఆర్థిక వృద్ధికి సైతం ఈ నిర్ణయం దోహదపడనుందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఆర్‌బీఐ నిర్ణయాన్ని పారిశ్రామిక వర్గాలు స్వాగతించాయి. మున్ముందు రెపో మరింత తగ్గేందుకు పునాదులు వేసిందన్నారు. పన్ను ఊరట ద్వారా వినియోగం పెంచేందుకు బడ్జెట్లో ప్రకటించిన చర్యలకు రెపో తగ్గింపు మరింత తోడ్పడనుందన్నారు. ఆర్థిక పునరుద్ధరణకు దోహదపడనుం దన్నారు. రెపో పావు శాతం తగ్గింపుతో రియల్టీ రంగానికి ప్రత్యక్ష ప్రయోజనం కొంతేనని.. గృహాలకు డిమాండ్ పుంజుకునేందుకు వడ్డీ రేట్లు మరింత తగ్గాల్సిన అవసరం ఉందని క్రెడాయ్ అభిప్రాయపడింది. వాహన రంగం మాత్రం సంతోషం వ్యక్తం చేసింది. టూవీలర్లు, చిన్న కార్ల విక్రయాలు పెరిగేందుకు తోడ్పడవచ్చని అభిప్రాయ పడింది. భారత్ 7 శాతానికి పైగా వృద్ధిని సాధించగలదని, మనం అందుకోసం ఆకాంక్షించాలని ఆర్‌బీఐ గవర్నర్ మల్హోత్రా అన్నారు. కాగా, వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో జీడీపీ వృద్ధి రేటు 6.7 శాతానికి పెరగవచ్చని ఆర్‌బీఐ అంచనా వేసింది. మెరుగైన రబీ దిగుబడితో పాటు పారిశ్రామికోత్పత్తిలో పునరుద్ధరణ ఇందుకు దోహదపడను న్నాయని మల్హోత్రా అన్నారు. అలాగే, ఈసారి బడ్జెట్లో ప్రకటించిన పన్ను ఊరటతో ప్రైవే టు వినియోగానికి ఊతం లభించనుందని, ఇది కూడా వృద్ధికి చోదకంగా పనిచేయనుం దన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25)లో మాత్రం వృద్ధి రేటు 6.4 శాతానికి పరిమితం కావచ్చని ప్రభుత్వం ఈ మధ్యనే అంచనాలను విడుదల చేసింది.

# గృహ రుణాలపై తగ్గనున్న భారం



ఐదేళ్ల తర్వాత ఆర్‌బీఐ గృహ రుణాలు తీసుకునే వారికి శుభవార్త చెప్పింది. శుక్రవారం జరిగిన భేటీలో రెపో రేటును 6.5 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గించింది. దీంతో బ్యాంకులు కూడా గృహ, ఇతర రిటైల్ రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించనున్నాయి. రెపో రేటు తగ్గింపు ప్రభావం గృహ రుణాల ఈఎంఐలపై ఎలా ఉంటుందంటే? ప్రస్తుతం బ్యాంకులు మంచి పరపతి రేటింగ్ ఉన్న వ్యక్తులకు ఇచ్చే గృహ రుణాలపై కనీసం 9 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో ఇది 8.75 శాతానికి తగ్గనుంది. మంచి పరపతి రేటింగ్ ఉన్న ఒక వ్యక్తి 20 ఏళ్ల కాలానికి తాను తీసుకున్న రూ.30 లక్షల గృహ రుణంపై ప్రస్తుతం 9 శాతం వడ్డీ రేటు చొప్పున నెలకు రూ.26,992 ఈఎంఐగా చెల్లిస్తున్నారు. బ్యాంకులు ఈ వడ్డీ రేటును 8.75 శాతానికి కుదిస్తే ఈ ఈఎంఐ భారం రూ.26,551కు తగ్గనుంది. అంటే నెలకు చెల్లింపు భారం 1.78 శాతం (రూ.480) తగ్గనుంది. ప్రస్తుతం గృహ రుణాలు తీసుకున్న వారి ముందు రెండు మార్గాలున్నాయి. అందులో ఒకటి తగ్గే వడ్డీ రేటుకు అనుగుణంగా ఈఎంఐల భారం తగ్గించుకోవడం. రెండోది ఈఎంఐ చెల్లింపు మొత్తాన్ని అలాగే ఉంచుకుని రుణ చెల్లింపు కాలపరిమితి తగ్గించుకోవడం. రెండో ఆప్షన్‌తో గృహ రుణం త్వరగా తీరిపోయి ఇల్లు పూర్తిగా సొంతమవుతుంది. ఒక వ్యక్తి ఏడాది క్రితం 20 ఏళ్లల్లో చెల్లించేలా తొమ్మిది శాతం వడ్డీ రేటుతో రూ.50 లక్షల గృహ రుణం తీసుకున్నాడనుకుందాం. ఈ వడ్డీ రేటు ప్రకారం రుణ కాల పరిమితి తీరేసరికి అతడు చెల్లించాల్సిన ఈఎంఐల మొత్తం దాదాపు రూ.58 లక్షలు. ఇప్పుడు వడ్డీ రేటు అర శాతం తగ్గితే 20 ఏళ్లలో చెల్లించాల్సిన ఈఎంఐల మొత్తం రూ.50 లక్షలకు తగ్గుతుంది. పాత ఈఎంఐనే కొనసాగిస్తే చెల్లింపు కాలపరిమితి 240 నెలల నుంచి 222 నెలలకు తగ్గుతుంది. అదే వడ్డీ రేటు పావు శాతం మాత్రమే తగ్గి, పాత ఈఎంఐ కొనసాగిస్తే చెల్లింపుల కాలపరిమితి 240 నుంచి 230కి తగ్గుతుంది. బ్యాంకులు ఎప్పుడు అమలుపరుస్తాయి: ఆర్‌బీఐ రెపో తగ్గింపు చర్యకు స్పందిస్తూ బ్యాంకులు వడ్డీ రేటు తగ్గించడం అనేది ఆయా బ్యాంకులు అనుసరించే విధానాలపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా అయితే బ్యాంకులు కొత్త రెపో రేటుకు దీటుగా తమ రుణ, డిపాజిట్ రేట్లను సవరించేందుకు గరిష్ఠంగా రెండు వారాల వరకు సమయం పడుతుంది. రేట్ల కోత ప్రకటించిన అనంతరం బ్యాంకులు తమ లిక్విడిటీ స్థితి, నిధుల సమీకరణ వ్యయం, మార్కెట్లో పోటీ అన్నింటినీ మదింపు చేసుకుని వడ్డీ రేటు తగ్గింపు నిర్ణయం తీసుకుంటాయి.

### కోహ్లీ రాకతో మారిపోయిన టీమిండియా ప్లేయింగ్

# ఆ ప్లేయర్‌కు షాకిచ్చిన బీసీసీఐ?




భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగే రెండో వన్డే మ్యాచ్‌కు విరాట్ కోహ్లీ తిరిగి రావడం ఖాయం. మోకాలి గాయం నుంచి కోలుకున్న కోహ్లీ తన స్థానాన్ని తిరిగి పొందనున్నాడు. దీంతో యశస్వి జైస్వాల్ బెంచ్‌కు పరిమితం కావొచ్చు. నాగ్‌పూర్ మ్యాచ్‌లో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడిన శ్రేయాస్ అయ్యర్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో కొనసాగుతాడు. భారత జట్టు బలమైన ప్లేయింగ్ ఎలెవెన్‌తో ఇంగ్లాండ్‌ను ఎదుర్కోనుంది. భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా రెండో మ్యాచ్ ఒడిశాలోని కటక్‌లోని బారాబతి స్టేడియంలో జరగనుంది. ఫిబ్రవరి 9న జరిగే మ్యాచ్ నాటికి టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ తిరిగి ఫిట్‌గా మారవచ్చు. ఇటువంటి పరిస్థితిలో, ఇంగ్లాండ్‌తో జరిగే రెండో వన్డేలో విరాట్ కోహ్లీ తిరిగి వస్తే, టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్ నుంచి ఎవరో ఒకరు లేదా మరొకరు బయటకు వెళ్లాల్సిందే.

**విరాట్ కోహ్లీకి ఏమైంది?**

నాగ్‌పూర్‌లో ఇంగ్లాండ్‌తో జరగనున్న తొలి వన్డే మ్యాచ్‌కు విరాట్ కోహ్లీ దూరమయ్యాడు . అతని గురించి సమాచారం ఇస్తూ రోహిత్ శర్మ మాట్లాడుతూ, కోహ్లీ మోకాలి గాయంతో బాధపడ్డాడని చెప్పాడు. దీని కారణంగా అతను నాగ్‌పూర్ మ్యాచ్ ఆడలేదు. యశస్వి జైస్వాల్ అరంగేట్రం చేశాడు.

**శ్రేయాస్ అయ్యర్ ప్లేస్ ఫిక్స్..**

నాగ్‌పూర్‌లో 59 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడిన తర్వాత, శ్రేయాస్ అయ్యర్ తాను టీం ఇండియా ప్లేయింగ్ ఎలెవెన్‌లోకి అకస్మాత్తుగా వచ్చానని చెప్పుకొచ్చాడు. కానీ, కోహ్లీ గాయపడినప్పుడు, రోహిత్ శర్మ రాత్రి అతనికి ఫోన్ చేసి ఆహ్వానించాడు. ఈ కారణంగా అయ్యర్ రాత్రి సినిమా చూడడం, ఆపేసి, మరుసటి రోజు మ్యాచ్ ఆడేందుకు త్వరగా నిద్రపోయాడంట.

**యశస్వి జైస్వాల్ ఔట్..**

ఇప్పుడు రెండో వన్డేలో విరాట్ కోహ్లీ పునరాగమనం దాదాపు ఖాయం. కాబట్టి, అరంగేట్ర ఆటగాడు యశస్వి జైస్వాల్ జట్టుకు దూరంగా ఉండాల్సి రావొచ్చు. ఎందుకంటే, అయ్యర్ తుఫాన్ హాఫ్ సెంచరీతో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. తన తొలి మ్యాచ్‌లో కేవలం 15 పరుగులు మాత్రమే చేసిన జైస్వాల్ బెంచ్‌పై కనిపిస్తాడు. వారి స్థానంలో శుభ్‌మాన్ గిల్, రోహిత్ శర్మ ఓపెనింగ్ చేస్తారు. విరాట్ కోహ్లీ తనకు ఇష్టమైన మూడో నంబర్‌లో ఆడటం కనిపిస్తుంది. ఇంగ్లాండ్‌తో జరిగే రెండో వన్డేకు భారత జట్టు ప్రాబబుల్ ప్లేయింగ్ 11: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ షమీ, హర్షిత్ రాణా.

### రాజస్థాన్ రాయల్స్‌లోకి ఆ స్పిన్ మాంత్రికుడి రీఎంట్రీ!

### కలిసి పనిచేయనున్న మిస్టర్ వాల్..



భారత మాజీ క్రికెటర్ సాయిరాజ్ బహుతులే ఈ ఏడాది ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్‌కు ముందు రాజస్థాన్ రాయల్స్‌లో స్పిన్ బౌలింగ్ కోచ్‌గా చేరనున్నారు. 2018 నుంచి 2021 వరకు ఈ ఫ్రాంచైజీతో పనిచేసిన సాయిరాజ్ బహుతులే, ఇటీవల బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ నుండి తన పదవికి రాజీనామా చేశారు. రాజస్థాన్ రాయల్స్‌లో అతను న్యూజిలాండ్‌కు చెందిన బౌలింగ్ కోచ్ షేన్ బాండ్, ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్‌లతో కలిసి పనిచేయనున్నారు. ప్రస్తుతం "సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్"గా పిలువబడుతున్న సంస్థ నుంచి తన పదవికి రాజీనామా చేశారు. సాయిరాజ్ బహుతులే క్రిక్‌బజ్‌కు మాట్లాడుతూ, "ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయన్న సాయిరాజ్.. ఈ విషయంపై మాట్లాడుతూ, " నేను త్వరలోనే నా బాధ్యతలను ఖరారు చేయనున్నాను. కొన్ని విషయాలు ఇంకా అంగీకరించాల్సి ఉంది, కానీ రాయల్స్‌తో తిరిగి కలవడంపై చాలా ఉత్సాహంగా ఉన్నాను" అని తెలిపారు. "రాహుల్ ద్రవిడ్‌తో మళ్లీ పని చేయడం ఆనందంగా ఉంది. 2023 బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సమయంలో భారత జట్టులోకి నన్ను పరిచయం చేసిన వ్యక్తి ఆయనే. శ్రీలంక టూర్ సమయంలో కూడా ఆయన కోచింగ్ స్టాఫ్‌లో నేను ఉన్నాను, కాబట్టి మళ్లీ కలవడం ఆసక్తికరంగా ఉంటుంది." సాయిరాజ్ బహుతులే (52) తన కెరీర్‌లో రెండు టెస్టులు, ఐదు వన్డేలు ఆడారు.

## స్పోర్ట్స్

### లీగ్ దశలోనే భారత జట్టు ఇంటికి..
### ఆ బలహీన జట్టే ఫైనల్ చేరేది
### పాక్ మాజీ బౌలర్ షాకింగ్ కామెంట్స్




ఛాంపియన్స్ ట్రోఫీ మరి కొద్ది రోజుల్లో ప్రారంభమవుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అదే సమయంలో, క్రికెట్ దిగ్గజాలు కూడా ఈ టోర్నమెంట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్తాన్‌లో జరగబోతోంది. పాకిస్తాన్ మాజీ క్రికెటర్లు ఫైనల్ చేరే జట్లపై నిరంతరం అంచనాలు వేస్తున్నారు. ఇప్పుడు పాకిస్తాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ షోయబ్ అక్తర్ ఒక కీలక స్టేట్మెంట్ ఇచ్చి సంచలనం సృష్టించాడు. ఆఫ్ఘనిస్తాన్ జట్టు సెమీఫైనల్స్‌కు చేరుకుంటుందని షాకిచ్చాడు. అలాగే, టీం ఇండియా ఓటమితో లీగ్ దశ నుంచే ఇంటి బాట పడుతుందంటూ జోస్యం చెప్పాడు.

**సెమీఫైనల్‌కు ఆఫ్ఘనిస్తాన్..**

షోయబ్ అక్తర్ మాట్లాడుతూ ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ జట్టును ప్రశంసించాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్, పాకిస్తాన్ కాకుండా, ఆఫ్ఘనిస్తాన్‌ను సెమీ-ఫైనల్లో చూడాలని తాను కోరుకుంటున్నానని ఆయన అన్నారు. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆఫ్ఘనిస్తాన్ జట్టు ఆస్ట్రేలియాను ఓడించడం చూడాలని కూడా అక్తర్ కోరుకుంటున్నానంటూ తెలిపారు. అఫ్గానిస్తాన్ బలహీనమైన జట్లలో ఒకటిగా పరిగణిస్తుంటారు. కానీ, గత కొన్ని సంవత్సరాలుగా, ఆఫ్ఘనిస్తాన్ దిగ్గజ జట్లకు షాక్‌లపై షాక్‌లు ఇస్తూ తమ సత్తా చాటుకుంటుంది. 2023 వన్డే ప్రపంచ కప్‌లో, ఆఫ్ఘనిస్తాన్ ఇంగ్లాండ్, పాకిస్తాన్, శ్రీలంకలను ఓడించి సంచలనం సృష్టించింది. ఇప్పుడు ఏ జట్టు కూడా అఫ్గానిస్తాన్‌ను తేలికగా తీసుకోదు. 2023 ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియాను ఓడించడానికి ఆఫ్ఘనిస్తాన్ కూడా చాలా దగ్గరగా ఉంది. మ్యాచ్‌ను పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకుంది. కానీ, గ్లెన్ మాక్స్‌వెల్ చారిత్రాత్మక ఇన్నింగ్స్ వారి నుంచి విజయాన్ని లాక్కుంది.

**పాకిస్తాన్ భారత్‌ను ఓడిస్తుందంటూ అక్తర్ జోస్యం..**

ఇది కాకుండా, ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ దశ మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు భారతదేశాన్ని ఓడిస్తుందని అక్తర్ పేర్కొన్నాడు. ఫిబ్రవరి 23న దుబాయ్‌లో భారత్, పాకిస్తాన్ మధ్య బిగ్ మ్యాచ్ జరగనుంది. కానీ, షోయబ్ అక్తర్ టీం ఇండియా ఫైనల్‌కు చేరుకుంటుందని నమ్ముతున్నానంట చెప్పుకొచ్చాడు. షోయబ్ ఫైనల్‌లో భారత్, పాకిస్తాన్ తలపడటం చూడాలనుకుంటున్నట్లు తెలిపాడు.

# పీఆర్ గేమ్‌లోకి ఆలస్యంగా వచ్చా..



'తండేల్' సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఓ రేడియోకి ఇచ్చిన ఇంటర్వ్యూలో నాగచైతన్య ఆసక్తికర విషయాలు చెప్పారు. చిత్ర పరిశ్రమలో పీఆర్ యాక్టివిటీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న రోజుల్లో తమ సినిమాని ప్రమోట్ చేసుకోవడానికి ప్రతిఒక్కరూ పీఆర్‌లను నియమించుకుంటున్నారని అన్నారు. సోషల్ మీడియా వేదికగా మనం చేసే ప్రమోషన్స్ వల్లనే సినిమా ఆడియన్స్‌లోకి వెళ్తుందని అన్నారు. "పీఆర్ గేమ్‌లోకి నేను చాలా ఆలస్యంగా వచ్చాను. సోషల్ మీడియా కూడా అరుదుగా వాడుతుంటా. సినిమా కోసం వర్క్ చేశామా.. ఇంటికి వెళ్లామా.. మన జీవితం మనం చూసుకున్నామా అన్నట్లు ఉంటా. అంతేకానీ నాకు ఈ రాజకీయాలు తెలియవు. నువ్వు ఉన్న రంగంలో రాణించడం కోసం కొన్ని పనులు చేయాల్సి ఉంటుంది. అప్పుడు తప్పదు. గత రెండేళ్లలో పీఆర్ అనేది ఎక్కువైంది. ప్రతి నెలా సుమారు రూ.మూడు లక్షలు ఖర్చు పెట్టకపోతే నువ్వు సరైన దారిలో ఉన్నట్లు కాదు. ఏదైనా సినిమా రిలీజ్ అవుతుందంటే తప్పకుండా పీఆర్ కోసం ఖర్చు పెట్టాలి. సినిమా గురించి ప్రేక్షకులు మాట్లాడుకునేలా చేయాలి. అందులో తప్పు లేదు. కానీ కొంతమంది కావాలని అనవసర ప్రచారాలు చేస్తారు. పక్కనోడిని తొక్కేయడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అది నాకు ఏ మాత్రం అర్థం కాదు. అలా చేయడం కూడా తప్పు. పక్కనోళ్లను ఇబ్బందిపెట్టే బదులు.. ఆ సమయాన్ని మన ఎదుగుదల కోసం ఉపయోగించుకోవడం.. ఆ డబ్బుతో ప్రశాంతంగా ఇష్టమైన విహార యాత్రలకు వెళ్లడం చేయొచ్చు కదా" అని నాగచైతన్య అన్నారు. చందూ మొండేటి దర్శకత్వం వహించిన 'తండేల్' (%ఇప్పుఖఅనవశ్రీ%) సినిమాలో సాయిపల్లవి కథానాయికగా నటించారు. శుక్రవారం ఇది ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. నాగచైతన్య, సాయి పల్లవి నటనకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు.





## ప్రేక్షకులు 'ఒక పథకం ప్రకారం' హిట్ చేశారు

దర్శకుడు పూరి జగన్నాథ్ సోదరుడు సాయి రామ్ శంకర్ నటించిన సస్పెన్స్ థ్రిల్లర్ 'ఒక పథకం ప్రకారం'. గార్లపాటి రమేష్ తో కలిసి దర్శకుడు వినోద్ కుమార్ విజయన్ నిర్మించారు . ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీలక్ష్మి ఫిలిమ్స్‌పై బాపిరాజు ఈ మూవీని రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున రిలీజ్ చేశారు. సినిమాకు వస్తున్న స్పందన పట్ల యూనిట్ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. విలన్ ఎవరో కనిపెడితే పదివేలు ఇస్తామని చిత్రయూనిట్ ప్రకటించిన ఆఫర్‌తో సినిమా మీద అందరికీ ఆసక్తి ఏర్పడింది. దీంతో సినిమాకు మంచి ఓపెనింగ్ వచ్చాయి. ప్రస్తుతం ఈ చిత్రానికి వస్తున్న ఆదరణను చూసిన చిత్ర యూనిట్ మీడియా ముందుకు వచ్చింది. శుక్రవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన ప్రీమియర్ షోలో 18 మంది మీడియా సభ్యులు విలన్ ఎవరనేది ఇంటర్వెల్ కంటే ముందు సీక్రెట్ చిట్స్ ద్వారా తెలిపారు. ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున 18 వేల రూపాయలను దర్శక నిర్మాతలు అందజేశారు సాయి రామ్ శంకర్ మాట్లాడుతూ.. "ఒక పథకం ప్రకారం' సినిమాను చాలా చోట్ల రిలీజ్ చేశారు. చూసిన ప్రతీ ఒక్కరూ అద్భుతంగా ఉందని అంటున్నారు. మేం అనుకున్నట్టుగానే అందరికీ రీచ్ అయింది. సముద్రఖని పాత్రకు అందరూ కనెక్ట్ అవుతున్నారు. పెద్ద ఓపెనింగ్స్ అని చెప్పను గానీ.. మా కథ, మా సినిమా బలంగా ఉందని చెప్పగలను. మా మూవీని చూసిన వారంతా మెచ్చుకుంటున్నారు. విలన్‌ను కనిపెడితే పది వేలు ఇస్తామని ప్రకటించాం. చాలా చోట్ల లక్కీ డిప్ ద్వారా ఆడియెన్స్‌కు బహుమతి ఇచ్చాం" అని అన్నారు. దర్శక, నిర్మాత వినోద్ విజయన్ మాట్లాడుతూ.. "ఒక పథకం ప్రకారం' సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తోంది. అన్ని చోట్ల నుంచి మాకు ఆదరణ లభిస్తోంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత గార్లపాటి రమేష్ కూడా పాల్గొన్నారు.

## ఆ అలవాటు మానేసినప్పటి నుంచి క్లారిటీగా ఉన్నా

హీరో శివకార్తికేయన్ తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితుడే.. తమిళ్ లో హీరోగా రాణిస్తున్న శివ కార్తికేయన్. రెమో, వరుణ్ డాక్టర్, డాన్ లాంటి సినిమాలతో ఆకట్టుకున్నాడు. అలాగే తెలుగు దర్శకుడు అనుదీప్ తెరకెక్కించిన ప్రిన్స్ సినిమాతో తెలుగు ప్రేక్షకులు మరింత దగ్గరయ్యాడు. ఇక రీసెంట్‌గా అమరన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా తెలుగు, తమిళ్ భాషల్లో మంచి విజయాన్ని అందుకుంది. హీరోగా సినిమాల్లోకి అడుగుపెట్టడానికి ముందు, శివకార్తికేయన్ కోలీవుడ్ బుల్లితెరపై అనేక కార్యక్రమాలకు హోస్ట్‌గా వ్యవహరించాడు. అతను హోస్ట్ చేసిన దిస్, జోడి వంటి షోలన్నీ తమిళనాడు అభిమానుల నుంచి మంచి ఆదరణ పొందాయి. శివకార్తికేయన్ మొదట చిన్న తెర నుండి పెద్ద తెరకు హాస్యనటుడిగా అరంగేట్రం చేశాడు. 2012లో పాణిరాజ్ దర్శకత్వం వహించిన మెరీనా చిత్రంతో శివకార్తికేయన్ వెండితెరపై అడుగుపెట్టాడు. అందులో ఆయన నటించినప్పటికీ, పసంగ చిత్రంలో ప్రధాన పాత్రలో కనిపించారు. ఆ తర్వాత, ఐశ్వర్య రజనీకాంత్ దర్శకత్వం వహించిన ధనుష్, శ్రుతి హాసన్ జంటగా నటించిన 3వ చిత్రంలో ధనుష్ స్నేహితుడిగా శివకార్తికేయన్ నటించారు.తమిళ్ ఇండస్ట్రీలో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించారు. తమిళ సినిమాల్లో నటుడిగా, గాయకుడిగా, నిర్మాతగా, గేయ రచయితగా ప్రతిభను చాటుకున్నాడు శివకార్తికేయన్. హాస్య చిత్రాలలోనే కాకుండా సెంటిమెంట్ చిత్రాలలో కూడా నటించి మెప్పించాడు. శివకార్తికేయన్ నటించిన డాక్టర్, మావీరన్, అమరన్ చిత్రాలు ప్రేక్షకుల నుండి మంచి ఆదరణ పొందాయి. తాజాగా శివకార్తికేయన్ ఇటీవల చేసిన ఒక ప్రకటన ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. శివకార్తికేయన్ మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా తాను సోషల్ మీడియాను ఉపయోగించడం మానేశానని, సోషల్ మీడియాను ఉపయోగించడం మానేసినప్పటి నుండి స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంటున్నానని అన్నారు. ఆ అలవాటు మనుకోవడంతో చాలా మార్పులు వచ్చాయి అని శివకార్తికేయన్ అన్నారు.






## బ్రహ్మానందంగారు నటించకపోతే ఈ సినిమా తీయలేం..

మళ్ళీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి హ్యాట్రిక్ హిట్ల తరువాత స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి 'బ్రహ్మ ఆనందం' అనే చిత్రం ఫిబ్రవరి 14న రాబోతోంది. ఈ చిత్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం, అతని కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రలు పోషించారు. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హొలక్కల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శ్రీమతి సావిత్రి,శ్రీ ఉమేష్ కుమార్ సమర్పణలో రూపొందించిన ఈ చిత్రాన్ని నూతన దర్శకుడు %=జం% నిఖిల్ అద్భుతంగా తెరకెక్కించారు. విజయవంతమైన నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా ఈ సినిమాను భారీ ఎత్తున నిర్మించారు. ప్రమోషన్స్‌లో భాగంగా నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా మీడియాతో చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఆయన ఏం చెప్పారంటే? నిర్మాత రాహుల్ యాదవ్ మాట్లాడుతూ.. 'బ్రహ్మానందం' టైటిల్ మాకు దొరకలేదు. 'బ్రహ్మ ఆనందం' అని చివరకు మార్చాను. మా టీంలోని కో డైరెక్టర్ వీరు ఆ టైటిల్‌ను డిజైన్ చేశారు. నా ప్రతీ సినిమాను సొంతంగానే నిర్మించాను. ఈ మూవీని కూడా నా బ్యానర్ మీదే సొంతంగానే తీశాను. ఎలాంటి కొలాబరేషన్ పెట్టుకోలేదు. తాత, మనవడు రిలేషన్, కథ నాకు బాగా నచ్చింది. మంచి ఎంటర్టైన్మెంట్ ఉంటుంది. మా తాత కూడా నన్ను సక్సెస్ ఫుల్‌గా చూడాలని అనుకున్నారు. కానీ మళ్లీ రావా టైంలోనే ఆయన స్వర్గస్తులయ్యారు. మా తాత గారికి నివాళిలా ఈ సినిమా ఉంటుందని కథకు ఓకే చెప్పా. బ్రహ్మానందం అనే టైటిల్‌తోనే దర్శకుడు అప్రోచ్ అయ్యారు. బ్రహ్మానందం గారు నటించకపోతే ఈ సినిమా తీయలేం. అదే విషయాన్ని ఆయనకు కూడా చెప్పాం. కథ విన్న తరువాత బ్రహ్మానందం గారికి కూడా చాలా నచ్చింది. ఇంత వరకు ఆయన్ను చూడనటువంటి పాత్రల్లో, ఎమోషన్స్‌లో చూస్తారు. ప్రస్తుతం బ్రహ్మానందం గారు ఎక్కువగా సినిమాల్ని చేయడం లేదు. చాలా సెలెక్టివ్‌గా పాత్రల్ని ఎంచుకుంటున్నారు. రంగమార్తాండ చూశాక ఆడియెన్స్ బ్రహ్మానందం గారిని చూసే కోణం మారిపోయింది. కమెడియన్ అంటే కేవలం నవ్విస్తారనే ముద్ర వేస్తాం. కానీ బ్రహ్మానందం గారు అద్భుతమైన నటులు. ఈ కథ నచ్చి బ్రహ్మానందం గారు వెంటనే ఓకే చెప్పారు. హీరో పాత్ర కోసం చాలా మందిని ట్రై చేశాం. వెన్నెల కిషోర్ గారి పేరుని బ్రహ్మానందం గారు రికమండ్ చేశారు. ఆయనకు కూడా స్క్రిప్ట్ పంపాం. ఆయన స్క్రిప్ట్ చదువుకున్నారు. హీరో బ్రహ్మ కారెక్టర్ కాకుండా.. ఫ్రెండ్ కారెక్టర్ గిరి బాగుంటుంది చేస్తానని వెన్నెల కిషోర్ గారు అన్నారు. ఆ తరువాత రాజా గౌతమ్ గారి పేరు చర్చల్లోకి వచ్చింది. కానీ అతను చేస్తే బాగుంటుందా?అని నాలో అనుమానం కలిగింది. కానీ రాజాని కలిసిన తరువాత అభిప్రాయం మారింది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com